



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 26, జూలై, 2025



చంద్రుగొండ,సూర్య(మేజర్ న్యూస్)- మార్కెట్లో డిమాండ్ ఉండి తక్కువ కాలంలో చేతికొచ్చే పంటలు సాగు చేసే రైతులు అధిక ఆదాయం పొందవచ్చు. సాధారణంగా సాగుచేసే మక్క కాకుండా తీపి మక్క (స్వీట్ కార్న్) పేలాల మక్కా,బేబీకార్న్ ,వంటి అధిక ప్రోటీన్లు ఉండే రకాలను సాగు చేస్తే లాభాలు గడించవచ్చు. ఈ నేపథ్యంలో స్వీట్ కార్న్ పంట పద్ధతులపై సూర్య ప్రత్యేక కథనం

- మార్కెట్లో స్వీట్ కార్న్‌కి డిమాండ్
- స్వీట్ కార్న్ సాగుపై ఆసక్తి చూపుతున్న రైతులు

# తీపి మక్కా..
# ఆదాయం పక్కా....




2లో



# విద్యార్థులు పట్టుదలతో చదువుపై దృష్టి పెడితే ఏదైనా సాధించవచ్చు..

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- మన జీవితం ఎలా వుండాలనేది మనపైనే ఆధారపడి ఉంటుంది.
- ఇంటర్‌తో పాటు పోటీ పరీక్షలపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి
- నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ఖమ్మం బ్యూరో/నేలకొండపల్లి, సూర్య మేజర్ న్యూస్ జూలై -25 : మన జీవితం ఎలా ఉండాలనేది మన పైనే ఆధారపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తనిఖీ చేశారు. కళాశాల పరిసరాలను తిరిగి ప్రహరీగోడ నిర్మాణంతో పాటు విద్యార్థులకు కల్పించవలసిన సౌకర్యాలకు ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్, అధికారులను ఆదేశించారు. అనంతరం తరగతి గదిలో జరుగుతున్న విద్యా బోధనను కలెక్టర్ పరిశీలించారు.

# ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్ వైపు దూసుకొచ్చిన లారీ



- 5 ద్విచక్ర వాహనాల ధ్వంసం
- తప్పిన పెను ప్రమాదం

2లో

# వానొచ్చె...వరదయ్యె...
# కాలనీలు జలమయ్యే...

- మాదారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ చేరిన వర్షపు నీరు
- పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించడంలో మండల ప్రజా పరిషత్ అధికారులు వైఫల్యం
- వెంటనే సమస్యలు పరిష్కరించాలని సిపిఐ మండల సమితి డిమాండ్

సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి మండలంలోని మాదారం గ్రామంలో ఎస్టీ కాలనీ ప్రధాన రహదారి వర్షపు నీటితో పూర్తిగా జలమయమైన చుట్టుపక్కల ఇళ్లల్లోకి నీరు చేరి అనేక ఇబ్బందులకు గురవుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ రోడ్లు లోతట్టుగా ఉండటం భారీగా వర్షపు నీరు చేరటం రోగులు అనేక ఇబ్బందులకు గురవుతున్న గ్రామంలో కనీస పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించటం లేదని సిపిఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ విమర్శించారు.




2లో

# మోసపోయిన యువతి



- మస్కట్‌లో అశ్వరావుపేట యువతి అష్ట కష్టాలు
- ఏపీకి చెందిన ఏజెంట్ చేతిలో మోసపోయిన యువతి
- అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న స్వదేశం రప్పించండి అని సెల్ఫీ వీడియో
- కదిలిన అధికార యంత్రాంగం, చర్యలు తీసుకోనున్నట్లు తెలిపిన తహసిల్దార్

2లో


ABDULKALAM INSTITUTE OF TECHNOLOGICAL SCIENCES

(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH, Hyderabad, an ISO 9001: 2008 Certified Institution)

Vepalagadda (V), Sujatha Nagar (M), Bhadradri Kothagudem (Dist),TS.PIN-507120

Ph. No's: 9133397892,8639164084,9704545494.

Website: www.akits.ac.in , Email: akits.org@gmail.com

SPOT ADMISSION

B.TECH. LATERAL ENTRY (2ND YEAR) (2025-26)

(26.07.2025 - 10.30 AM)

CSE,EEE,CIVIL,MECH,MING,AIML,ECE,CSD

* The seats will be filled as per the guidelines issued by the Convener, TGECET-2025 (Admissions). An additional processing fee Rs. 1300/- and Rs. 2,100/- shall be collected from the TGECET-2025 qualified and non-qualified candidates respectively after the spot admission made.

Date: 24.07.2025.

Sd/-
PRINCIPAL

# తీపి మక్క.. ఆదాయం పక్కా....

మొదటి పేజీ తరువాయి

### ఏ సమయంలోనైనా విత్తుకోవచ్చు

స్వీట్ కార్న్ తక్కువ కాలంలో కోతకు రావడమే కాకుండా నేరుగా తినే పదార్ధంగా మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది.స్వీట్ కార్న్ ఒక్కో కంకిని 20 చొప్పున ప్రధాన రహదారి పక్కన అదేవిధంగా సెంటర్లలో ఉడకబెట్టి విక్రయిస్తున్నారు. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో ఏ సమయంలోనైనా విత్తుకోవచ్చు. పంట కాలం కేవలం 75 నుంచి 80 రోజులు కంకి దశలోనే విరవడంతో పచ్చి మేత గా కూడా ఉపయోగపడుతుంది-

### పచ్చి మేతను డైరీ ఫామ్ లకు విక్రంచుకోవచ్చు

మార్కెట్ డిమాండ్ మేరకు రైతులకు కంకికి 8 నుంచి 10 వరకు ధర వచ్చే అవకాశం ఉంటుంది. సాధారణంగా మక్క కంటే తీపి మక్కలో రెండు నుంచి మూడు రెట్లు అధిక చక్కెర పదార్థాలు పోషకాలు ఖనిజ లవణాలు ఉంటాయి. గింజ నిండిన తర్వాత గింజ పడకముందే కోత కోయాలి.ఎకరాకు దాదాపు 33 వేల పచ్చి కంకుల దిగుబడి వస్తుంది.

### దశలవారీగా విత్తుకోవాలి...

తీపి మక్క పంటకు 19 నుంచి 32 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత అనుకూలం,అధిక ఉష్ణోగ్రత, మంచు చలికి, తట్టుకోదు. మురుగునీరు పోయే వసతి ఉన్న ఎర్ర రేగడి నేలలు మధ్య రకపు రేగడి నేలలు అనుకూలం. నీరు నిలువ ఉండే నేలలు చౌడు,నేలలు పనికిరావు.ఎకరానికి నాలుగు కిలోల విత్తనం సరిపోతుంది. సాధారణ రకాలతో పోలిస్తే స్వీట్ కార్న్ విత్తనాలు ఖర్చు ఎక్కువగా ఉంటుంది. విత్తన మరుసటి రోజూ నీరు పెట్టాలి. తర్వాత మరో నాలుగు నుంచి ఐదు రోజులకు కు నీరు అందించాలి.దీంతో మొలక శాతం పెరుగుతుంది.ఆ తర్వాత నీటి ఎద్దడి రాకుండా వారం రోజులకో తడిఇచేలా చూసుకోవాలి. కొంత భూమిలో విత్తనం వేసిన తర్వాత మరి కొంత భూమిలో మరో పది రోజులకు విత్తుకోవాలి.దీంతో స్వీట్ కార్న్ కంకులు ఒకేసారి కోతకు రాకుండా వివిధ రోజుల్లో రావడంతో మార్కెటింగ్ చేయడం సులభమవుతుంది.

### ఎరువుల వాడకం కీలకం...

ఎకరాకు నత్రజని 60-72 కిలోలు, భాస్వరం24 కిలోలు సరిపోతుంది. మొత్తం భాస్వరం పొటాష్ ఎరువులను విత్తే సమయం లో వేయాలి. నత్రజని మూడు దఫాలుగా సమానంగా విత్తే టప్పుడు ఓసారి, 30-35 రోజులకు రెండోసారి పూత దశలో మూడోసారి చేయాలి భూమిలో జింక్ లోపం ఉంటే ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ వేసుకోవాలి. కలుపు నివారణకు విత్తన 1-2 రోజుల్లో ఎకరాకు ఒక కిలో అట్రాజిన్ కలుపు మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.25-30 రోజుల అనంతరం అంతరకృషి చేసి కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి.

### చీడపీడల నివారణ..

తీపి మక్కను కాండం తొలుచు పురుగు ఎక్కువగా ఆశించి నష్టం చేస్తోంది.ఇవి ఆకులపై గుండ్రటి చిల్లులు చేసి కాండంలో ఎస్ ఆకారంలో సొరంగాలు చేస్తాయి.తరవాత మొక్క చనిపోతుంది. ఈ పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే కోరాజిన్ 0.3మి.లీ మందులో లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.ముఖ్యంగా పంటలలో క్రిమిసం హారక మందులు వాడేటప్పుడు ఒకటి రెండుసార్లు సమీప వ్యవసాయ అధికారులను, వ్యవసాయ శాస్త్రవేత్తలను అడిగి ఉపయోగించడం మంచిది.

# ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్ వైపు దూసుకొచ్చిన లారీ

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్** : పెనుబల్లి మండలం విఎం బంజర్ రింగ్ సెంటర్లో శుక్రవారం ఉదయం లారీ బీభత్సం సృష్టించింది. పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలపై దూసుకు రావడంతో ఐదు ద్విచక్ర వాహనాలు ధంసమయ్యాయి. సత్తుపల్లి వైపు నుండి బొగ్గులోడుతో



హైదరాబాద్ కి వెళుతున్న లారీ విఎం బంజర రింగ్ సెంటర్ నాలుగు రోడ్ల కూడలి వద్ద నేరుగా ఖమ్మం వైపు వెళ్లవలసిన లారీ అకస్మాత్తుగా లారీ డ్రైవర్ తిరువూరు వైపు టర్న్ తీసుకున్నాడు. అదుపుతప్పిన లారీ ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్ మీదకు దూసుకెళ్లింది. షాపులకు ఎదురుగా పార్కింగ్ చేసి ఉన్న ఐదు ద్విచక్ర వాహనాలను ఢీ కొట్టింది. లారీ దూసుకొచ్చిన సమయంలో మనుషులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ఒక్కసారిగా లారీ దూసుకు రావడంతో దుకాణాల నిర్వాహకులు, వినియోగదారులు ప్రాణప్రాయంతో భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ఎవ్వరికీ గాయాలు కాకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. విఎం బంజర్ రింగ్ సెంటర్లో రహదారి అంచున దుకాణాలను నిర్వహించడం మనుషుల రోడ్లమీద నిలబడటం వలన వాహనాలు అదుపుతప్పితే పెను ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని గతంలో కూడా రాత్రి సమయాల్లో ప్రమాదాలు సంభవించాయని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విఎం బంజర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి డ్రైవర్ని అదుపులోకి తీసుకొని లారీని పోలీస్ స్టేషన్ తరలించారు.

# మోసపోయిన యువతి

**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటకు చెందిన కొయ్య కావ్య యువతి మస్కట్‌లో అష్ట కష్టాలు పడుతుంది. వివరాల్లోకి వెళితే ...అశ్వరావుపేటకు చెందిన కావ్య డిగ్రీ తో పాటు బీఈడీ పూర్తి చేసింది. రెండు సంవత్సరాల క్రితం తండ్రి చనిపోవడం, దానికి తోడు



తల్లి మేరి అనారోగ్య కారణాలు,ఆర్థిక సమస్యలు తోడవ్వగా, ఈ క్రమంలో ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా తాళ్లపూడి మండలానికి చెందిన పోలుదిండి వెంకటలక్ష్మి తో కావ్యకు పరిచయమే ఏర్పడింది. కావ్యను వెంకటలక్ష్మి మస్కట్ కు తను పంపిస్తానని రూ 3 లక్షల ఖర్చు అవుతుందని తాను భరిస్తాను అని తనకు తెలిసిన వారి వద్ద పనిచేస్తే రూ 30వేలు నుంచి 40వేలు నెలకు ఆదాయం వస్తుందని నమ్మబలికింది. వెంకటలక్ష్మి మాటలు విని కావ్య మూడు నెలల క్రితం మస్కట్ కు వెళ్ళింది. తీరా అక్కడికి వెళ్ళగా ఒక ఇంట్లో పని అని చెప్పి మూడంతస్తుల్లో ఏడు కుటుంబాల వారు పని చేయించుకుంటున్నారని తెలిసింది. తాను చేసే పనికి అంతా కలిపి నెలకు రూ 15వేలు మాత్రమే వస్తుందని వాపోతుంది. తనకు కామెర్లు ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నాయని యజమానులు కనీసం వైద్యం కూడా చేయించడం లేదని, తనను ఎలాగైనా అశ్వరావుపేటకు రప్పించవలసిందిగా రోదిస్తూ తల్లి మేరీకి సెల్ఫీ వీడియో పంపించింది. తల్లి మేరీ తమ కూతురిని ఎలాగైనా రప్పించాలని మీడియా మీడియా ముందు కన్నీటి పర్యంతమైంది.

### రంగంలోకి తహసిల్దార్

విషయం తెలుసుకున్న అశ్వారావుపేట తాహసిల్దార్ రామకృష్ణ, ఆర్ఐ తాటి కృష్ణతో పాటుగా బాధితుల నివాసానికి చేరుకొని కావ్య తల్లి మేరీ వద్ద లిఖితపూర్వక వివరణ సేకరించి రికార్డును జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని తదుపరి



చర్య లు కలెక్టర్ తీసుకుంటారని తెలియజేశారు.

# విద్యార్థులు పట్టుదలతో చదువుపై దృష్టి పెడితే ఏదైనా సాధించవచ్చు..

మొదటి పేజీ తరువాయి







విద్యార్థులతో ముచ్చటిస్తూ తాను ప్రభుత్వ విద్యనే అభ్యసించి అనుకున్న లక్ష్యాన్ని సాధించానని కలెక్టర్ హితబోధ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇంటర్ బోర్డు పరీక్షలతో పాటు విద్యార్థులు జేఈఈ, నీట్ వంటి ప్రవేశ పోటీ పరీక్షలకు కూడా సమాంతరంగా సన్నద్ధం కావాలని తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నాం, మనం పోటీ పరీక్షలో రాణిస్తామో లేదో అనే అనుమానాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో మైండ్ నుంచి తీసివేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ చెప్పిన పాఠాలను శ్రద్ధగా వింటూ సిలబస్ రెగ్యులర్ గా చదువుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని, పోటీ పరీక్షల్లో రాణించడం వల్ల మంచి కళాశాలలో సీటు లభిస్తుందని, ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పోటీ పరీక్షలు రాయడం వల్ల తనకు బిట్స్ బిలానీ వంటి గొప్ప విద్యా సంస్థల్లో సీటు లభించిందని, అక్కడ చదివిన తర్వాత తన కెరీర్ చాలా అభివృద్ధి చెందిందని అన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను వారం రోజులలో అందుబాటులో పెడతామని తెలిపారు. విద్యార్థులు తమ సమయం రీల్స్ చూస్తూ వృథా చేయకుండా, కాన్సెప్ట్ లను నేర్చుకోవడంలో శ్రద్ధ పెట్టాలని, ఇంటర్నెట్ నుండి కూడా మనం విద్య నేర్చుకోవచ్చని అన్నారు. పట్టుదలతో విద్యార్థులు సమయాన్ని సానుకూలంగా వినియోగిస్తే గొప్ప విజయాలు సాధించగలుగుతారని, విద్యార్థులకు అవసరమైన సంపూర్ణ సహాయ, సహకారాలు ప్రభుత్వం తరపు నుండి అందిస్తామని అన్నారు. ఒత్తిడిని తట్టుకున్న తరువాతే వజ్రం తయారు అవుతుందని, అదే విధంగా మనకు కష్టం వచ్చినప్పుడు కుంగిపోకుండా ధైర్యంగా నిలబడితే విజయం సాధ్యం అవుతుందని అన్నారు. జూనియర్ కళాశాల తరగతులను మిస్ కావద్దని కలెక్టర్ సూచించారు. మన జీవితంలో జరిగే ప్రతి విషయానికి మనదే బాధ్యత అవుతుందని అన్నారు. ఉపాధ్యాయుల బోధన, సూచనలు అనుసరించి బాగా చదువుకుంటే గొప్ప భవిష్యత్తు సొంతం అవుతుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నేలకొండపల్లి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వానొచ్చె...వరదయ్యే... కాలనీలు జలమయ్యే...

మొదటి పేజీ తరువాయి



గ్రామంలో సిపిఐ బృందం పర్యటించి సిపిఐ మండల కార్యదర్శి పాపినేని సత్యనారాయణ మాట్లాడుతూ ..ఎస్టీ కాలనీలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడంతోనే ఈ సమస్య ఉత్పన్నమైందన్నారు .అధికారులు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం కోసం 15 లక్షల రూపాయలు అంచనాల వేసిన ఇంతవరకు నిధులు మంజూరు కాకపోవడంతోనే ఈ సమస్య మరింత పెరిగిందన్నారు. మండల ప్రజా పరిషత్ అధికారులు చుట్టూ జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను అనేకమార్లు తీసుకువెళ్లిన ఫలితం లేకుండా పోయిందన్నారు.వెంటనే అంచనాలకు అనుగుణంగా నిధులు మంజూరు చేయాలని ఆయన అధికారులు కోరారు. ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల ముందు రోడ్లు మరమ్మత్తులు చేసి ఎత్తు పెంచాలన్నారు. లేకపోతే వర్షాలు కురిసినప్పుడల్లా రోడ్లు జలమయమై అనేక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు.వర్షపు నీరు చుట్టుపక్కల ఇంట్లల్లోకి వెళ్లి నిలవ ఉండటంతో అనేక రోగాలు గురవుతున్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ లోనికి కూడా వర్షపు నీళ్లు వెళ్లి మంచినీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందన్నారు.తక్షణమే మండల ప్రజా పరిషత్ అధికారులు గ్రామపంచాయతీ అధికారులు గ్రామంలో పర్యటించి పారిశుద్ధ కార్యక్రమాలను ప్రారంభించాలన్నారు. ఎస్టీ కాలనీ రోడ్డుకు డ్రైనేజీ మరమ్మత్తులు చేసి శాశ్వత పరిష్కారం చూపాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీగా పోరాటాలు ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బట్టు సంగయ్య పోతన బోయిన రవి సహదేవ్ అమీర్ జానీ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – తెలంగాణ రాష్ట్రంలో గత 5 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే బానోతు హరిప్రియ నాయక్ తెలిపారు.ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, ముఖ్యంగా తడిచిన చేతులతో కరెంట్ స్విచ్ బోర్డులను కరెంట్ స్తంభాలను తాకవద్దన్నారు.నియోజకవర్గ పరిధిలో ప్రజలకు వర్షప్రభావంతో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులుఅందరూ ప్రజలకు అందుబాటులో ఉండలని సూచించారు.రాబోయే రెండు మూడు రోజులు కూడ భారీ వర్షాలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు బయటికి వెళ్లోద్దని విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లలు చెరువులు కుంటలు కాలువలు వాగుల వైపు పోనివకుండా తల్లిదండ్రులు తాగు జాగ్రత్త వహించాలని కోరారు. వాగులు పొంగి పొర్లుతున్నచూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని సెల్ఫీల పేరిట ప్రమాదంకొని తెచ్చుకోవద్దని ప్రజలను కోరారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న కార్మికులకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలి

### టియుసిఐ నాయకులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు ప్రభుత్వ దవఖానాలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని శుక్రవారం హాస్పటల్ సందర్శనకు వచ్చిన డిసిహెచ్, రవి బాబుకు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఏరియా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు వారికి వివరిస్తూ పని గంటలు పెంచే 282 జీవోను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని, పిఎఫ్ కనీస పెన్షన్ రూ 9వేలు ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు.హాస్పటల్,లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల బిల్లులు, కాంట్రాక్టర్లకు గవర్నమెంట్ ప్రతినెల బిల్లు ఇవ్వకపోవడం వల్ల కార్మికులకు నెలల తరబడి జీతాలు పెండింగులో ఉంటున్నాయని అన్నారు. కార్మికులకు రూ 15,600ల జీతాలను ఇవ్వాలని సర్కులర్లను విడుదల చేసిందన్నారు. కాంట్రాక్టర్, బ్లీచింగ్ చీపుర్లు ఇతర మెటీరియల్ కు గవర్నమెంట్ బిల్లు ఇవ్వడంలేదని ఈ జీతాలలోనే కట్ చేస్తున్నారని చెబుతున్నారని ఇది అన్యాయమని అన్నారు.ప్రభుత్వరంగ సంస్థలోనే కనీస వేతనాలు కార్మికులకు అమలు కావడం లేదన్నారు. కనీస వేతనం కొరకు రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 31న కలెక్టర్ కార్యాలయం ముందు టియుసిఐ, ధర్నాలకు పిలుపునిచ్చిందన్నారు. ఈ ధర్నాకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు సీపర్స్ సెక్యూరిటీ గార్డ్స్ పేషంట్ కేర్ తదితర రంగాల కార్మికులు హాజరై తమ హక్కుల కోసం నినదించాలని పిలుపునిచ్చారు.

# ఈనెల 28 న మధ్యాహ్న భోజన కార్మికుల కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయండి –సీఐటీయూ



ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్) – రాష్ట్ర ప్రభుత్వం స్కూళ్ల లో మధ్యాహ్న భోజనం లో వెజిటెబుల్ బిర్యానీ , రెండు కూరలు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం బాగానే ఉందని మెనూ చార్జీలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి అన్నారు. ప్రభుత్వం గుమ్మిలో బియ్యం గుమ్మిలో ఉండాలి కానీ పిల్లలు మాత్రం బలిష్టంగా ఉండాలి అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిధులు విడిల్చకుండా, పెంచ కుండా మెనూ ఎలా అమలు చేయాలని వాపోయారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత ఆర్థిక సంవత్సరం నుండి రావలసిన బిల్లులు జీతాలు ఇవ్వక పోగా కొత్త మెనూ అమలు చేయాలని స్కూళ్ళలో వత్తిడి తేవడం సరికాదని ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న కలెక్టరేట్ వద్ద ధర్నా చేయనున్నట్లు ఈ విషయమై ఇల్లందు మండల విద్యా శాఖ కార్యాలయ సిబ్బంది కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో మధ్యాహ్న భోజన యూనియన్ సిఐటీయూ మండల కార్యదర్శి కుమారి, మండల నాయకురాలు ఎల్లపల్లి ఐలమ్మ లు పాల్గొన్నారు.

# మురికి కుపములో అశోక నగర్ కాలనీ

### పారిశుద్ధ్యం మరచిన అధికారులు..

### కాలనీలో సమస్యలపై పర్యటించిన సిపిఎం బృందం..



భద్రాచలం,సూర్య (మేనేజర్ న్యూస్)– పట్టణపరిధిలో ఉన్న అశోక్ నగర్ కొత్త కాలనీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామిలు అన్నారు. సిపిఎం 14 వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ సిపిఎం బృందం సమస్యలపై పర్యటన చేయడం జరిగింది. ఈ సందర్భంగా బివిఎల్ నర్సారెడ్డి,గడ్డం స్వామి మాట్లాడుతూ, గత అనేక పర్యాయాలు గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్ళినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. అశోక్ నగర్ కొత్త కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని గత అనేక నెలలుగా డ్రైనేజీ పూడిక తీయకపోవడంతో పిచ్చి మొక్కలు, పిచ్చి చెట్లు పెరిగి అడవిని తలపిస్తున్నాయని అన్నారు. దోమలు విపరీతంగా పెరిగి డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మారు మూల కాలనీల పట్ల అధికారులు వివక్షత వీడాలని, పేదల నివాస ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. తక్షణమే అశోక్ నగర్ కొత్త కాలనీలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పారిశుధ్యం చేపట్టాలని, దోమల మందు పిచికారి చేయాలని, బ్లీచింగ్ చల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి, చాట్ల శ్రీనివాస్, అజయ్ కుమార్, కనక శ్రీ, శాఖ కార్యదర్శి గోవర్ధన ఝాన్సీ స్థానిక నాయకులు చెన్నూరి వెంకటరమణ జానకమ్మ, హైమావతి, లంబు రమణ, వై పూర్ణిమ, మునీశ్వరరావు, సాంబ, 17వ వార్డు జోన్ కన్వీనర్ డి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చెయ్యాలి – ఐటిడిఎ పిఓ బి.రాహుల్





బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) – గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయాలని ఐటిడిఏ పిఓ బి రాహుల్ అన్నారు.శుక్రవారం బూర్గంపాడు మండలం సారపాక గ్రామపంచాయతీ పరిధిలోని భాస్కర్ నగర్, రాజీవ్ నగర్ గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ క్రమంలో ఉపాధ్యాయుడి పాత్ర నిర్వహించి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల, వారి తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించి పిల్లలు అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అంతరం ఆయన మాట్లాడుతూ జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లల విద్యాభ్యాసం పునాది నుండి పటిష్టంగా ఉండేలా ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.పిల్లలు అందులోని పదాలు, కూడికలు, తీసివేతలు ఇతర వస్తువుల పేర్లు అర్థం చేసుకొని రాయగలుగుతున్నారని, అయినా ఇంగ్లీషులోని పదాలు అక్కడక్కడ తప్పులు రాస్తున్నారని అందుకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలన్నారు. సంబంధిత ఎస్‌సిఆర్‌పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది గమనించాలని, పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలన్నారు. అలాగే ఉద్దీపకం వర్క్ బుక్స్–2 వర్క్ బుక్ ప్రతి జిపిఎస్ పాఠశాలకు పంపిణీ చేసినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వారికి బోధించి పిల్లలందరూ చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఇంగ్లీష్ గణితంకు సంబంధించిన ఉద్దీపకం వరకు బుక్స్–2 లోని అంశాలు పిల్లల చేత రాయించాలన్నారు. భాగ్యనగర్ జిపిఎస్ పాఠశాలలో 50 మంది పిల్లలు ఉన్న అక్కడ పనిచేస్తున్న టీచర్ రాజ్యలక్ష్మి ఎంతో క్రమశిక్షణగా పిల్లలకు ఉద్దీపకం వర్క్ బుక్ లోని పదాలు అర్థమయ్యే రీతిలో బోధించి పిల్లలు వర్క్ బుక్ లోని అంశాలు తప్పులు లేకుండా బోర్డుపై రాసి వాటి అర్థాలు అనర్గళంగా చెప్పడంతో టీచర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌సిఆర్ పి శ్రీదేవి,ఉపాధ్యాయులు మంగమ్మ, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భారీవర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే కోరం కనకయ్య



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) : భారీవర్షాల నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తెలిపారు. వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో నియోజకవర్గంలో భారీవర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదలు సంభవించే ప్రాంతాలను గుర్తించి, అక్కడ నివసిస్తున్న ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వరద ప్రవాహ సమయంలో కాలువలు, చెరువులు వంటి జలవనరుల వద్దకి వెళ్లకూడదని వాటిని దాటేందుకు ప్రయత్నించరాదని స్పష్టం చేశారు. అలాగే రహదారులు, కల్వర్టులపై నీరు ప్రవహిస్తున్నచోట్ల అధిక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీరు కలుషితమయ్యే అవకాశాన్ని నివారించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని నీటిసరఫరా అధికారులకు సూచించారు. వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు వ్యవసాయశాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని తెలిపారు. తాగునీటి సరఫరాలో అంతరాయం రాకుండా సరఫరా విభాగం అధికారులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భారీవర్షం కారణంగా విద్యుత్ సరఫరా నిలిచిన సందర్భాల్లో ఆసుపత్రిలో అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సంబంధితశాఖల అధికారులు అందరూ పర్యవేక్షణలో ఉండి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ఎమ్మెల్యే కనకయ్య సూచించారు.

# ఈ నెల 26,27 తేదీలలో సిపిఐ జిల్లా మహాసభలు

### అమరవీరుల స్మారక జ్యోతి యాత్ర ప్రారంభం



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) – అశ్వరావుపేటలో ఈనెల 26,27 తేదీలలో, జరగబోయే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ పాల్వంచ లో అమరవీరుల స్మారక జ్యోతి యాత్రను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సిపిఐ పట్టణ కార్యదర్శి అడసుమిల్లి సాయిబాబా, సిపిఐ మండల కార్యదర్శి విసంశెట్టి పూర్ణ చంద్రరావు, ఏఐటీయుసి నాయకులు అన్నారం వేంకటేశ్వర్లు, సేనగారపపూ శ్రీనివాస రావు, జకరయ్య, రామ చారి, విద్యార్థి సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి ఎన్నో ఏళ్ల కల సాకారం అయింది






- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు
- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్
- ఘనంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం..

**కొత్తగూడెం ఆర్సి,సూర్య (మానేజర్‌న్యూస్)-** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో నూతనంగా మంజూరైన రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాలను కొత్తగూడెం క్లబ్‌లో , అదేవిధంగా పాల్వంచ కనకదుర్గ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలకి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న పేదవారి కల నేడు సాకారమైంది. గత ప్రభుత్వ కాలంలో రేషన్ కార్డుల పంపిణీ ఆగిపోవడంతో పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సమర్థంగా రేషన్ కార్డుల పంపిణీ చేపట్టింది అని తెలిపారు.ఇప్పటివరకు కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో మొత్తం 4,633 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయగా 7,962 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు జతపరచడం జరిగిందని తెలిపారు.కొత్తగూడెం మండలంలో ప్రత్యేకంగా 1,733 కొత్త కార్డులు మంజూరు కాగా, 2,188 కార్డుల్లో కుటుంబ సభ్యుల వివరాలు చేర్చారన్నారు. ఇంకా దాదాపు 2,000 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని, 600 దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యాయని తెలిపారు. పాల్వంచ మండల పరిధిలో నూతనంగా 1727 మరియు కుటుంబ సభ్యుల వివరాలు జతపరిచినవి 3584 కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారు.గతంలో దొడ్డు బియ్యంతో పేదలకు ఇబ్బందిగా ఉండేదని, ఇప్పుడు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యం నాణ్యతతో పాటు, వారి ఆకలిని తీర్చడమే కాక, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోందన్నారు.ఈ తరహా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వం చేపట్టాలని కోరారు.అనంతరం కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేశామని, తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, మంజూరు ప్రక్రియ చేపట్టామన్నారు. అలాగే, కుటుంబ సభ్యుల వివరాలను కూడా సమగ్రంగా నవీకరణ చేశామని తెలిపారు.ప్రభుత్వం పేదవారి కోసం సరఫరా చేస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకొని వారు ఆర్థికంగా ముందుకెళ్లాలని కోరారు. ఇంకా ఎవరికైనా రేషన్ కార్డు మంజూరు కాకపోతే, వారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని కలెక్టర్ వెల్లడించారు.అనంతరం శాసనసభ్యులకు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారిని రుక్మిణి, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం సిపిఐ టౌన్ కమిటీ ఎన్నిక



**కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** పట్టణ పరిధిలోని పద్మశాలి భవన్‌లో కొత్తగూడెం పట్టణ 27 మహాసభను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం సిపిఐ టౌన్ కమిటీని ఎన్నుకున్నారు. ఈ క్రమంలో శుక్రవారం స్థానిక శేషగిరి భవన్ లో మునిగడప వెంకటేశ్వర్లు, కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. పట్టణ కార్యదర్శిగా కంచర్ల జమలయ్య ,పార్టీ ప్రజాసంఘాల నిర్మాణ కార్యదర్శిగా గెద్దెడ నగేష్ ,సిపిఐ టౌన్ సహాయ కార్యదర్శులుగా మునిగడప వెంకటేశ్వర్లు, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల శ్రీనివాస్,( పిడుగు శ్రీను) నేరెళ్ల రమేష్, కొత్తగూడెం వన్ టౌన్ కార్యదర్శిగా నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా కోలాపూరి ధర్మరాజు, టూ టౌన్ కార్యదర్శిగా మచ్చ గోపికృష్ణ ,పార్టీ ప్రజా సంఘాల నిర్మాణ కార్యదర్శిగా తూముల శ్రీనివాస్ ,పార్టీ నిర్మాణ బాధ్యతల కార్యదర్శిగా మండల రాజు ,సహాయ కార్యదర్శిగా గుత్తుల శ్రీనివాస్ ,త్రీ టౌన్ కార్యదర్శిగా మమ్మద్ యూసుఫ్, సహాయ కార్యదర్శులుగా పోలోజు సత్యనారాయణ చారి, బోయిన విజయ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా లకు కృత్ఞతలు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి కృషి చేస్తామన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో అధిక విద్యార్థుల నమోదుకు కృషిచేసిన ఎంఈఓ

### సన్మానించిన రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగిత రాణా




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) -** పాల్వంచ పట్టణ, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో అత్యధికంగా విద్యార్థుల నమోదుకు కృషిచేసిన పాల్వంచ ఎంఈఓ ఎ .శ్రీ రామమూర్తిని రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగిత రాణా ఘనంగా సన్మానించి, ప్రశంస పాత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ ను శుక్రవారం పలువురు అభినందనలు తెలిపారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పాల్వంచలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం కంటే ఎక్కువ విద్యార్థుల నమోదు జరిగిన సందర్భంగా ఉమ్మడి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల సమావేశం ఖమ్మంలో జరిగిన సందర్భంగా ఈ సన్మానం చేయడం జరిగింది. పాల్వంచ లో ప్రభుత్వపరంగా అనేక గురుకుల పాఠశాలలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, గురుకుల పాఠశాలలు, అనేక హాస్టల్ వసతి గృహాలు ఉన్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరగటం, బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థుల నమోదుకు చర్యలు తీసుకోవడం పట్ల ఆమె ప్రశంసించి ఘనంగా సత్కరించే ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

## జలమయమైన ఆర్ అండ్ ఆర్ కాలనీ



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) -** గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా స్థానిక ఆర్ అండ్ ఆర్ కాలనీ రోడ్డు జలమయమైంది.కాలనీలో మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడం మూలంగా నిరంత రోడ్లపై చేరింది. కాలనీవాసులు వెళ్లాలంటే అనేక ఇబ్బందులకు గురికా వలసి వస్తున్నది. కాబట్టి ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి మురుగు కాలువలను శుభ్రం చేయించినట్లయితే రోడ్లపై నీళ్లు నిలవమని ప్రజలు అంటున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి- యుటిఎఫ్



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గంగాధర్ కోరారు. శుక్రవారం యుటిఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో తహశీల్దార్ జి పుల్లారావు కు ఉపాధ్యాయుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ జీవో నెంబర్ 25ను సవరించి ప్రతి పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండే విధంగా ప్రభుత్వ కార్యాచరణ ఉండాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని, నూతన మండలాలకు ఒక ఎంఈఓ ను కేటాయించాలని, 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులను వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం వేసవికాలంలో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతి చేపట్టాలని, రిటైర్మెంట్ ఉపాధ్యాయులకు పెన్షన్, బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు. విద్యావ్యవస్థలో ఎన్జీవో వ్యవస్థను నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల జనరల్ సెక్రెటరీ వీరు, కార్యదర్శులు జీవి, నరసింహారావు, టిటిఎఫ్ మండల నాయకులు రామ్ కుమార్ పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేటలో నేటినుంచే భద్రాద్రి జిల్లా సిపిఐ 3వ మహా సభలు

### పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని గుండెపిన్ని వెంకటేశ్వర్లు పిలుపు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** అశ్వారావుపేట పట్టణంలో ఈనెల 26,27 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ 3వ మహాసభలు జరగనున్నాయని జూలూరుపాడు సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు తెలిపారు. అశ్వరావుపేట లోని శ్రీ శ్రీ కళ్యాణ వేదికలో జరుగుతున్న మహాసభలను మండల సిపిఐ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని గుండెపిన్ని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై మహాసభలో చర్చించి..పార్టీ భవిష్యత్ ప్రణాళికను రూపొందించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు,జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు,సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా,ఇతర రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. రాష్ట్ర నాయకులు పాల్గొనే జిల్లా 3వ మహాసభలకు మండల కేంద్రం నుంచి 18 మందిని పార్టీ ప్రతినిధులుగా నియమించడం జరిగిందన్నారు. మహాసభలో పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్ వైపు దూసుకొచ్చిన లారీ

**-5 ద్విచక్ర వాహనాల ధ్వంసం,- తప్పిన పెను ప్రమాదం**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం వీఎం బంజర్ రింగ్ సెంటర్లో శుక్రవారం ఉదయం లారీ బీభత్సం సృష్టించింది. పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలపై దూసుకు రావడంతో ఐదు ద్విచక్ర వాహనాలు ధంసమయ్యాయి. సత్తుపల్లి వైపు నుండి బొగ్గులోడుతో హైదరాబాద్ కి వెళుతున్న లారీ వీఎం బంజర రింగ్ సెంటర్ నాలుగు రోడ్ల కూడలి వద్ద నేరుగా ఖమ్మం వైపు వెళ్లవలసిన లారీ అకస్మాత్తుగా లారీ డ్రైవర్ తిరువూరు వైపు టర్న్ తీసుకున్నాడు. అదుపుతప్పిన లారీ ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్ మీదకు దూసుకెళ్లింది. షాపులకు ఎదురుగా పార్కింగ్ చేసి ఉన్న ఐదు ద్విచక్ర వాహనాలను ఢీ కొట్టింది. లారీ దూసుకొచ్చిన సమయంలో మనుషులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లయింది. ఒక్కసారిగా లారీ దూసుకు రావడంతో దుకాణాల నిర్వాహకులు, వినియోగదారులు ప్రాణప్రా యంతో భయభ్రాంతులకు గురయ్యారు. ఈ ప్రమాదంలో ఎవ్వరికీ గాయాలు కాకపోవ దంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. వీఎం



బంజర్ రింగ్ సెంటర్లో రహదారి అంచున దుకాణాలను నిర్వహించడం మ నుషుల రోడ్లమీద నిలబడటం వలన వాహ నాలు అదుపుతప్పితే పెను ప్రమాదం జరిగే అవ కాశాలు ఉన్నాయని గతంలో కూడా రాత్రి సమయాల్లో ప్రమాదాలు సంభవిం చాయని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వీఎం బంజర్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి డ్రైవర్ని అదుపులోకి తీసుకొని లారీని పోలీస్ స్టేషన్ తరలించారు.

## వైరా ఎమ్మెల్యే జన్మదిన సందర్భంగా పమ్మి అశోక్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం





**వైరా టౌన్(సూర్య న్యూస్):-**
వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్,కోపెల జోసెఫ్ తంబి ల ఆధ్వర్యంలో శుక్రవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన సందర్భంగా మధిర ఆర్కే ఫౌండేషన్ లో గల అనాధ వృద్ధులకు అన్నదాన కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిత్యం ప్రజల సమస్యల కొరకు నిరంతర శ్రామికుడు మన అన్న రామదాసు నాయక్ పుట్టినరోజు సందర్భంగా వారు మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు ఆ భగవంతుడు కలగజేయాలని మనస్పూర్తిగా వారి పేరు మీద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం చాలా ఆనందాన్ని కలిగించిందని తెలియజేశారు.

## అధికారుల నిర్లక్ష్యం.... చెరుకు రైతుకు శాపం...!

**-మునిగిన రెండున్నర ఎకరాల చెరుకు తోట**
**-కలెక్టర్ కార్యాలయం వద్ద నిరహార దీక్ష చేస్తా**
**-బాధిత రైతు అడపాల రమేష్ బాబు**





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
అధికారుల నిర్లక్ష్యం... చెరుకు రైతుకు శాపంగా మారింది... కాలువ కట్ట పక్కన పంట కా లువ తీయకపోవటం... స్థలం ఆక్రమణ కు గురి కావటం.. ర్యాంపు వలన చెరుకు రైతు నిండా మునిగిపోయాడు... వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని అమ్మగూడెం గ్రామానికి చెం దిన అడపాలు, రమేష్బాబు అనే రైతు కు రెండున్నర ఎకరాల చెరుకు ఉంది.నందిగామ బ్రాంచి కెనాల్ పక్కన ఉన్న పొలం కు పంట కాలువ లు లేకపోవటంతో వరద నీరు అంతా సదరు రైతు పొలంలోకి చేరుతుంది. కాగా గ్రామానికి చెందిన మరో రైతు వరద నీరు వెళ్లకుండా ర్యాంపు ఏర్పాటు చేసుకున్నారు. దీనివలన రైతు వేసుకున్న బ్రిడ్జ కూడా కూల్చారు. దీంతో వచ్చిన నీరంతా రైతు పొలంలోనే నిలుస్తుంది.దాదాపు రెండు లక్షల వరకు సాగు ఖర్చులకోసం అప్పులు చేశాడు.ప్రస్తుతం చెరుకు నీరు నిలిచి కుళ్ళిపోయే అవకాశం ఉంది. ఇరిగేషన్ రెవెన్యూ అధికారులకు తమ గోడు చెప్పిన పట్టించుకోవడంలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ర్యాంపును తీసివేసి... లేదా తన బ్రిడ్జను పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేస్తానని పేర్కొన్నారు. ఇరిగేషన్ రెవెన్యూ అధికారుల తీరుపై బాధిత రైతు మండిపడుతున్నారు. గతంలో కూడా ఇదే మాదిరిగా చేయడం వలన చెరుకు పంట పూర్తిగా నష్టపోయానని బాధితులు వాపోయాడు.

## నిందితుని అరెస్ట్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
కొత్త లింగాల గ్రామానికి చెందిన రెంటల్ గోపి తండ్రి వెంకన్న అను అతడికి తన స్నేహితుడైన మాలపూలు క్రాంతి సన్నాఫ్ రమేష్ అను అతడు ఆటో కిరాయి డబ్బులు ఇవ్వవలసి ఉంది. వారం రోజులుగా తప్పించుకొని తిరుగుతుండగా గోపి పదేపదే డబ్బులు అడుగుతున్నాడని క్రాంతిపై సర్జికల్ బ్లేడ్ తో దాడి చేసే ప్రయత్నం చేయగా అడ్డుపడిన శ్యాంసుందర్. రాహుల్ నాగేశ్వరరావు. సాయిలను సర్జికల్ బ్లేడుతో గాయపరిచి పారిపోగా శ్యామ్ సుందర్ తండ్రి నాగరత్నం ఫిర్యాదు మేరకు కామేపల్లి ఎస్సై బి సాయికుమార్ గోపి పై కేసు నమోదు చేయగా రెంటాల గోపిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినారు.

## దాతృత్వం చాటుకున్న ఉబ్బన నాగేశ్వరరావు శిరీష దంపతులు




**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 25**
స్థానిక అంబేద్కర్ నగర్ కు చెందిన ఉబ్బన నాగేశ్వరావు రెవిన్యూ (జూనియర్) అసిస్టె ంట్ సతీమణి శిరీష కుమార్తె చిరంజీవి విద్యా కుమారుడు చిరంజీవి హర్ష స్ఫూర్తి ఫౌండేషన్ వారు పేద విద్యార్థుల కొరకు తలపెట్టిన ఒక పలక ఒక బలపం ఒక పుస్తకం కార్యక్రమానికి స్పందించి తమ వంతు సహాయంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనె విద్యార్థులకు అందించమని 130 నోట్ బుక్స్ 130 పెన్నులు 130 పెన్సిల్స్ (సుమారు రూ 3500 విలువ చేసే) సామాగ్రి నీశుక్రవారం ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు కి అందించడం జరిగింది ఒక పేద విద్యార్థిగా పలక,బలపం, పుస్తకం కొనలేక ఆనాడు మేము పడిన ఇబ్బంది, ప్రస్తుత అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో అ పలక,బలపం, పుస్తకానికి ఎవరు ఇబ్బంది పడకూడదని మానవతా దృక్పధంతో స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా ఒక మంచి కార్యక్రమానికి సహాయం చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు ఇంతటి గొప్ప సహాయాన్ని అందించిన నాగేశ్వరావు శిరీష దంపతులకు ప్రత్యేకంగా వారి కుటుంబ సభ్యులకు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ ప్రతినిధి వరకా రామారావు వాలంటీర్లు కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
ఖమ్మం జిల్లాలో గత రెండు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తూ ఇంకా రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్య ంలో ప్రజలు అప్రమత్తంగా ఉండా లని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చూసించారు. ఉధృతంగా ప్రవహించే వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయవద్దని, వ్యవసాయం చేసే రైతులు,పరినాట్లు వేసే మహిళలు, స్కూల్స్, కాలేజ్ కి వెళ్లే విద్యార్థిని, విద్యార్థులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసర సమయంలో డయల్ 100, లేదా స్థానిక పోలీస్ స్టేషన్లకు, పోలీస్ కంట్రోల్ నంబర్ 8712659111, టోల్ ఫ్రీ నంబర్ 1077కి సమాచారం అందించాలని పేర్కొన్నారు. అధికారుల అప్రమత్తంగా ఉండాలని ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే వెంటనే స్పందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ 25 :**
కల్లూరు మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామంలో చెరువు మీద కాపలా ఉంటున్న ఇద్దరు వ్యక్తులు అయి నటువంటి ఘంటసాల లక్ష్మీ నారాయణ ఘంటసాల పెద్ది రాజు లు ఎటువంటి ఆయుధ లైసెన్స్ లేకుండా అక్రమంగా నాటు తుపాకులు గన్ పౌడర్ ఉపయో గిస్తున్నట్లుగా పోలీసులు సమాచారం తెలియగా అట్టి వ్యక్తులపై వ్యక్తులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి హరిత తెలిపారు

## శాలువాలతో ఘన సన్మానం



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 25 :**
ఖమ్మం జిల్లా టి యు డబ్ల్యు జే నూతన కమిటీలో కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన కల్లూరు సీనియర్ రిపోర్టర్లు ఎండి మునాఫ్ ఉబ్బన బాబూరావు లను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుపుమర్తి చంద్రావు మరియు మండల సిపిఐ పార్టీ కార్యదర్శి దామల దయాకర్ మండల కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు యాకూబ్ ఆలీ బాల నాగేశ్వరరావు బజ్జీల మురళి కుంచాల గురవయ్య ఉబ్బన దేవదాసు ఉబ్బన రాంబాబు మండల కాంగ్రెస్ నాయకులు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఘనంగా సన్మానించారు.

## దండికి గ్రానైట్ ఓనర్స్- కూరగాయల సంఘం సభ్యుల అభినందన



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
సిపిఐ జిల్లా కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన దండి సురేష్ ను గ్రానైట్ ఓనర్స్- కూరగాయల సంఘం సభ్యులు శుక్రవారం అభినందించారు. ఈ మేరకు వరంగల్ క్రాస్ రోడ్డులో గ్రానైట్ ఓనర్స్, ఎదులాపురంలో కూరగాయల సంఘం సభ్యులు కలిసి పూలమాలలు వేసి సాలువులతో సత్కరించారు. అలాగే స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో గ్రానైట్ ఓనర్స్ గంధం రఘురాం , గంధం గోవిందరావు ,ఆకుల నాగేశ్వరరావు, గంధం సుధీర్, శెట్టి నరేష్, కూరగాయల సంఘం సభ్యులు బొడ్డు కోటయ్య, కనుగుల రామారావు, ఓరుగంటి రామారావు, లింగస్వామి, రమేష్, బొబ్బిలి శ్రీను, ఆంజనేయులు ,రావులపల్లి రమేష్, తేలూరి రామస్వామి ఉన్నారు.

# ఉత్కంఠగా 'రియల్' అసోసియేషన్ ఎన్నికలు

**-ఖమ్మం రూరల్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఎన్నికలు వంశీకృష్ణ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది.**







ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం రూరల్ మండలం రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ అసోసియేషన్ మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా అంబాల వెంకటేశ్వర్లు (కెఆర్ఆర్పి ) భారీ మెజార్టీతో విజయంసంబరాలు జరుపు కున్న ఏజెంట్లు అభినందనలతో ముంచెత్తిన ఊరేగింపు. నూతన కమిటీ అధ్యక్షుడిగా అంబాల వెంకటేశ్వర్లు 15 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మండలంలో అసోసియేషన్ పరిధిలో మొత్తం 184 ఓట్లు ఉన్నాయి. శుక్రవారం ఈ కమిటీకి నూతనంగా ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికలలో అంబాలతో బానోతు సత్యనారాయణ, హుస్సేన్ లు పోటీ పడ్డారు. ఎన్నికలలో 164 మంది ఏజెంట్లు తమ ఓటు హక్కును వినియోగం చుకున్నారు. అంబాల వెంకటేశ్వర్లు సమీప అభ్యర్థి సత్యనా రాయణపై 15 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నికల అధికారులు అంబాల వెంకటేశ్వర్లు నూతన కమిటీ అధ్యక్షుడిగా ప్రకటిం చారు. దుంపల ఉపేందర్ సెక్రెటరీగా, ఉపాధ్యక్షుడిగా ఎర్ర నాగులు సతీష్ , జాయింట్ సెక్రటరీగా, పసుపులేటి వెంకట్ , ట్రెజరీగా మల్లాద్రి మల్లయ్య భారీ మెజారిటీతో గెలుపొందారు , ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏజెంట్లు టపాసులు కాలుస్తూ అంబాలను ఊరేగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు.

అంబాల ఎన్నిక పట్ల పలువురు ప్రముఖులు ఏజెంట్లు రియల్ ఎస్టేట్ రంగాల యాజమాన్యాలు హర్షం ప్రకటించారు.

# నాయబ్ తహశీల్దార్ లేక ప్రజల ఇక్కట్లు



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): బోనకల్ లోని స్థానిక తహశీల్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ లేక ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన నాయబ్ తహశీల్దార్ కరుణాకర్ రెడ్డి ముదిగొండ తహశీల్ కార్యాలయంకు డిప్యూటేషన్ పై వెళ్లడంతో అప్పటి నుండి నాయబ్ తహశీల్దార్ పోస్ట్ ఖాళీగా వుంది. ఇటీవల జిల్లా ఉన్నతాధికారులు బదిలీల్లో భాగంగా నాయబ్ తహశీల్దార్ కరుణాకర్ రెడ్డిని చింతకాని తహశీల్దార్ గా, ఖమ్మం ఎస్ డి సి రైల్వేస్ (ల్యాండ్ అక్విజేషన్) లో విధులు నిర్వహిస్తున్న శర్మ ను బోనకల్ నాయబ్ తహశీల్దార్ గా నియమించారు. విధుల్లో చేరిన కొద్ది రోజుల్లోనే శర్మ డిప్యూటేషన్ పై ఖమ్మం కలెక్టరేట్ లో కార్యనిర్వహణా ధికారిగా వెళ్లారు. నాయబ్ తహశీల్దార్ పోస్ట్ ఖాళీగా ఉండటంతో రేషన్ కార్డులు పరిశీలన, ఇతర ధ్రువపత్రాలు, కార్యాలయ పనులు నిలిచిపో తున్నాయి. గత కొన్ని నెలలుగా ఇక్కడికి కేటాయించిన అధికారులు డిప్యూటేషన్ పై వెళ్తుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ విషయమై తహశీల్దార్ మద్దెల రమాదేవిని మేజర్ న్యూస్ సంప్రదించగా నాయబ్ తహశీల్దార్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం వాస్తవమేనని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి నాయబ్ తహశీల్దార్ పోస్ట్ ను భర్తీ చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# వ్యాధులపట్ల అవగాహన కల్పించేందుకు ఫ్రైడే డ్రైడే

## – మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్





మధిర సూర్య మేజర్ న్యూస్ ఫ్రైడే డ్రై డే" అనేది ఒక ప్రచారం, దీనిలో ప్రజలు తమ ఇళ్ల చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రం చేసుకుంటారు, తద్వారా దోమలు పెరిగే అవకాశాలను తగ్గిస్తారు. ఇది సీజనల్ వ్యాధులు, ముఖ్యంగా దోమల ద్వారా వచ్చే వ్యాధుల వ్యాప్తిని అరికట్టడానికి ఒక మార్గం. ఈ కార్యక్రమం ద్వారా, ప్రజలు తమ ఇళ్లలో మరియు పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, తద్వారా దోమలు పెరగకుండా జాగ్రత్త తీసుకోవడం వంటి చర్యలు తీసుకుంటారు. ఈ కార్యక్రమం సాధారణంగా ప్రతి శుక్రవారం నిర్వహించబడుతుంది. ఈ ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారంమధిర మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే – డ్రై డే కార్యక్రమాన్ని వివిధ వార్డుల్లో నిర్వహించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్న కారణంగా డెంగ్యూ, మలేరియా మరియు టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వాడకంలో లేని కులర్లు, తొట్టిలు మరియు టైర్ల లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ గోపాల్ రావు, వార్డు ఆఫీసర్ లు, మెప్మా ఆర్పీ లు, మున్సిపల్ సిబ్బంది మరియు ఆశ వర్కర్ లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సత్తుపల్లి మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని డివైడర్ పై సత్తుపల్లి నియో జకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయాన ంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయ కులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ దంపతులు మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ ప్రకృతి మనకు అనుకూలంగా ఉండాలి అంటే సరైన సమయంలో వర్షాలు పడాలి అలా జరగాలంటే వాతావరణం సమతుల్యంగా ఉండాల్సిన అవసరం ఉంది దానికి కారణం మొక్కలు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా మొక్కలను నాటి పర్యావరణాన్ని సమతుల్యం కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉన్నది అని ఈ ప్రయత్నంలో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు, కావున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపాలిటీ కమిషనర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్క్ అడ్జస్టెంట్ జీవోను సవరించాలని విద్యాశాఖ కార్యదర్శి కి ప్రాతినిధ్యం చేసిన పిఆర్టియు ఖమ్మం జిల్లా శాఖ



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): వర్క్అడ్జస్టెంట్ జీవో నెంబర్ 25ను సవరించ ాలని విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండా లని 40 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులను కేటాయించాలని 60 ఆపైన విద్యార్థులు ఉన్నచోట ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుల్ని నియమించాలని ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెచ్ ఎం పోస్ట్ ను కేటాయించాలని ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ను ప్రకటించి అందరికీ పదోన్నతులు కల్పించాలని ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్ట శేఖర్ రావు మాజీ అధ్యక్షులు శ్రీ యలమద్ది వెంకటేశ్వర్లు వైవి విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణి నీ కలిసి విజ్ఞప్తి చేశారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ప్రాతినిధ్యం చేసిన వారిలో బాజు మల్లాయి గూడెం ప్రధానోపాధ్యాయులు వేణు, డి సత్యనారాయణ. సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు..

# మౌలానాను కలిసిన దండి...



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానాను, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ శుక్రవారం ముత్తగూడెం లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మౌలానాకు పుష్పగుచ్చాలను అందజేసి, సాలువతో సత్కరించి ఆశీస్సులను తీసుకున్నారు. అలాగే ముత్తగూడెం సిపిఐ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షుడు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు మొహమ్మద్ గౌస్ పాషా, పుచ్చకాయల సుధాకర్, శాఖ సభ్యులు దొంతగాని రాజా గౌడ్,బూరనాగేశ్వరరావు ,నాతిఉపేందర్, నాగెల్లి అశోక్ , కొచ్చర్లరవి ,గోడ వీరారెడ్డి ,కాసాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..








**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-వర్షాకాలం దృష్ట్యా ఆరోగ్య కేంద్రాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి**
**-మహిళలకు అవగాహన కల్పించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు**
**-నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం (సూర్య బ్యూరో):



ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టర్, నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం పర్యటించి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ హోమియో వైద్యశాల, తెలంగాణ వైద్య ప్రధాన పరిషత్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, యునాని వైద్యశాలను తని ఖీలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ంలోని ఫార్మసీ, పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, సి.హెచ్.ఓ, కంటి, దంత పరీక్షలు చేయు గది, ఎన్.సి.డి. క్లీనిక్, మహిళ, పురుషుల ప్రత్యేక ఇన్ పేషంట్ వార్డ్ లను పరిశీలించారు. ఆసుపత్రిలో పేషంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ ఆరోగ్య పరిస్థితి, కేంద్ర ంలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో ఏ ఏ రకాల పరీక్షలు, రోజుకు ఎన్ని చేపడుతున్నవి, కేంద్రంలో చేస్తున్నవి, సాంపిల్స్ జిల్లా కేంద్రానికి పంపుతున్న వివరాలను స్వయంగా కంప్యూటర్ లో పరిశీలించారు. కిట్లు అందుబాటులో ఉన్న అత్యవసర పరీక్షలు కేంద్రంలోనే చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని ఆసుపత్రిలో అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబా టులో పెట్టుకో వాలని అన్నారు. జర్వం, ఏదైనా లక్షణాలు గల ప్రతి ఒక్కరికీ నిర్ధారణ పరీక్షల నిర్వహించాలని అన్నారు. జిల్లాలో అధికంగా సీజేరియన్ ఆపరేషన్లు జరుగకుండా, వాటిని తగ్గించేందుకు ఆశాలు, వైద్యులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మొదటి కాన్పు మహి ళలకు మొదటి నుంచి సాధారణ ప్రసవాలు వైపు ప్రోత్సాహించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు అధికంగా జరిగేలా చూడాలని అన్నారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా నేలకొండపల్లి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## నాలుగో వార్డ్‌లో ప్రత్యేక వైద్య శిబిరం



వైరా టౌన్(సూర్య న్యూస్):-జులై 25

వర్షాలు కారణంగా అనారోగ్యానికి గురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని స్థానిక మున్సిపాలిటీ కమిషనర్ చింతా వేణు అన్నారు. శుక్రవారం లోతట్టు ప్రాంతమైన నాలుగో వార్డ్ రాజీవ్ నగర్ నందు వైద్యాధికారి శ్రీహర్ష తో కలిసి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వరాలతో పాటు ఇతర సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి వైద్య సేవలందించి మందులు పంపిణీ చేశారు. అనంతరం వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రతి ఒక్కరికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆశ, సూపర్వైజర్ అనంత రాములు, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగ్గురు సైబర్ నేరస్థులను అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైం పోలీసులు

ఖమ్మం (సూర్య బ్యూరో):



మీ ఆధార్ కార్డ్ ద్వారా సిమ్ములు తీసుకొని చట్ట వ్యతిరేక కార్యకలాపాలు , జాబ్ ఫ్రాడ్స్ , మనీలాండరింగ్ జరిగాయని, ఈ కేసులలో అరెస్టు చేస్తామని నేతాజీ నగర్ ఖమ్మం అర్బన్ మండలం కి చెందిన రిటైర్డ్ ఉద్యోగి గారిని బెదిరించి, డిజటల్ అరెస్టు చేసి సుమారు 59 లక్షల రుపాయలు మోసం చేసిన కేసులో ముగ్గురిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు అనంతపురం , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం అర్బన్ మండలానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడుని ఫోన్ లో జాబ్ ఫ్రాడ్స్ , మనీలాండరింగ్ కి పాల్పడ్డారని, బెంగళూరు పోలీసులమని, డిజిటల్ అరెస్టు చేస్తామని బెదిరించి ఏప్రిల్-2025 లో ఫలుదఫాలుగా సుమారు 59 లక్షలు రుపాయలు దోచుకున్న కేసులో రూ. 9 లక్షలు అకౌంట్ కి వెళ్ళిన D. యెర్రి స్వామి, వయస్సు 35 సం,లును అరెస్ట్ చేసి విచారించగా తను మరియు ఇంకో ఇద్దరు E. లక్ష్మానాయక్ , వయస్సు 35 సం" లు మరియు కె .నారాయణ రెడ్డి, వయస్సు 49 సం" లు కలిసి నేరం చేసినట్లు ఒప్పుకున్నారు . అట్టి ముగ్గురిని అనంతపురం లో అరెస్ట్ చేసినట్లు, ముగ్గురు నిందితులను ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరచి, రిమాండ్ కి తరలించారని తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించి, ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం లో నిందుతుల్ని అరెస్టు చేసి, ఖమ్మంకి తీసువచ్చి, రిమాండ్ చేసిన సైబర్ క్రైం ఇన్- ఛార్జి డి.ఎస్పి.T. లక్ష్మినారాయణ కి, ఇన్స్పెక్టర్ యాసిన్ అలీని, ఎస్సైలు రంజితకుమార్, సహకరించిన ఎస్సై విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి. అభినందించారు.

## వాసవి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా వైరా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

వైరా టౌన్(సూర్య న్యూస్):-



వైరా వాసవి యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం వైరా నియోజక వర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం చేస్తుండగా యూత్ సభ్యులు పట్టు బట్టలు,వెంటేశ్వర స్వామి విగ్రహం తో పూల మాలతో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ని ఘనం గా సన్మానించారు. ప్రత్యేక ఆకర్షణ గాహస్తం గుర్తు రాహుల్ గాంధీ ఫోటో ఉన్న ప్రత్యేకమైన పెన్ను ను వాసవి యూత్ సభ్యులు ఎమ్మెల్యేకి బహుకరించారు.



## సమస్యలు ఉత్పన్నమవకుండా జాగ్రత్తలు పాటించండి:-రాజేందర్ గౌడ్



తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-

సమస్యలు ఉత్పన్నమవకుండా భూ భారతి రైతు సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎల్.రాజేందర్ గౌడ్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం తల్లాడ మండల తాహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు,భూ భారతి దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ రైతు సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పీఓటీ,పేరు తప్పు,ల్యాండ్ తక్కువ ఎక్కువ దరఖాస్తులను విడివిడిగా ఏర్పాటు చేసుకోవాలని సిబ్బంది సూచించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలందించాలి:శ్రీజ

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-



ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె డి ఎం హెచ్ ఓ కళావతి భాయ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం మృతి చెందిన వివాహిత కందుల శ్రీదేవి అనారోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ టైఫాయిడ్,డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని,వైద్య సిబ్బంది గ్రామాల్లో నిరంతరం పర్యటించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని వైద్యులకు సూచించారు. అలాగే ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు గ్రామాల్లో పర్యటించి జ్వరాలతో బాధపడుతున్న వారి వివరాలు సేకరించి,వారికి వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇక గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమన్వయమై మంచినీటి ట్యాంకుల క్లోరినేషన్,పారిశుధ్య చర్యలు వేగవంతం చేయాలని వైద్యాధికారులకు సూచించారు. అనంతరం మండలంలో రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్యను, పెరుగుతున్న విష జ్వరాల పరిస్థితిని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను బిజెపి పార్టీ నాయకులు ఆపతి రామారావు అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రత్న మనోహర్,ఎం.డి.ఓ సురేష్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు

## -కేక్ కట్ చేసిన వెంకటరెడ్డి, మంగీలాల్ నాయక్

## -ఎమ్మెల్యే కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**

మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే అభిమానులు, పార్టీ కార్యకర్తలు టపాసులు కాల్చి ఎమ్మెల్యే పుట్టినరోజు రోజును సంబరంగా జరుపుకుంటున్నారు. అనంతరం కార్యాలయంలొ ఏర్పాటు చేసిన కేక్ ను ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ కత్తిరించి కార్యకర్తలకు పంచారు. అనంతరం వారు మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలోని మండలాలను ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అభివృద్ధి పరచ్చేందుకు నిత్యం శ్రమిస్తున్నారని,నియోజకవర్గ ప్రజల సంక్షేమం కొరకు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాజకీయ జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజాక్షేత్రంలో ఉండాలని కోరుతూ ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలొ మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, చౌడం నరసింహారావు,ఉద్యమ కారుడు



వేల్పుల నరసింహారావు,రొకటి సురేష్, రామిశెట్టి రాంబాబు, నాగేశ్వరావు, లచ్చునాయక్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంచర్ల హరీష్ కుమార్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మోదుగు రామకృష్ణ, ఓబీసీ మండల అధ్యక్షులు ఆర్కె నాయుడు, దారావత్ రాంబాబు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుగులోత్ ప్రియాంక, మండల నాయకులు తోట శ్రీను, లక్మి నారాయణ, మెంతుల కృష్ణ, పోతురాజు నాగరాజు, హలావత్ రఘు, మాడుగుల నాగరాజు, ప్రసాద్, కొలిపాక వెంకటేశ్వర్లు, కొర్సా రమేష్, ఉసికల వెంకటేశ్వర్లు, మలకం వీరభద్రం, కొమ్మిన్ని నాగేశ్వరావు, ఆనగంటి లక్ష్మి, రోజా, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో పంటలకు లాభదాయకం

## -జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు.

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**





నానో యూరియా వాడకంతో పంటలకు లాభదాయకంగా ఉంటుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు సూచించారు. శుక్రవారం అయిన మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఆయన దుకాణాల్లో ఉన్న స్టాక్ ను పరిశీలించి, పలు రిజిస్టర్ లను బిల్ బుక్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని, గాలి నీటి కాలుష్యాన్ని తగ్గిస్తుందన్నారు. వరి పొలాల్లో తప్పకుండా అజోల విడుదల చేసుకోవాలి, అందువల్ల గాలిలో ఉన్న నత్రజని మొక్కకి అందేలా చేస్తుందని సూచించారు. ఎరువుల షాపు యజమానులు నానో యూరియా వినియోగం గురించి రైతులు అవగాహన కల్పించాలని కోరారు. ఆయన వెంట జిల్లా ఏపీడి సరిత, మండల వ్యవసాయ శాఖ అధికారి జి అనూష,ఏఈఓలు ప్రశాంత్, సుజాత, ఎరువుల షాపు యజమానులు, రైతులు, ఉన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే ప్రజా పాలన ఉద్దేశం

## -ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

## -రేషన్ కార్డులు, కళ్యాణ్ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడమే ప్రజా పాలన ఉద్దేశమని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రేషన్ కార్డు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి తమ ప్రభుత్వం నిబద్ధత తో పనిచేసుందన్నారు. మండలానికి చెందిన అర్హులైన 216 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను, 25 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను, సుమారు రూ 9 లక్షల విలువ గల 16 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక కొత్త రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదని తీవ్రంగా విమర్శించారు. రేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల సమాజంలోని బలహీన వర్గాల ప్రజల అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యారని తద్వారా వారు ఆర్థికంగా ఎంతో నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.






ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి పెద్దపీట చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే రేషన్ కార్డుల ద్వారా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మణిధర్, ఎంపీఓ ముత్యాలరావు, సిడిపిఓ రేవతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, పార్టీ మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిన్నెరసాని ప్రాజెక్టుకు కొనసాగుతున్న ఉధృతి

## - డ్యామ్ ఒక గేటు ఎత్తి1000 క్యూసెక్కుల నీరు విడుదల

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-**



జిల్లాతో పాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణం గా పాల్వంచ కిన్నెరసాని జలాశ యంకు వరద ఉధృతి గణనీయంగా పెరిగింది. దీంతో ఒక గేటు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. రిజర్వాయర్ సామర్థ్యం 407 అడుగు లు కాగా, ఎగువ నుంచి 4,800 క్యూసెక్కుల వరద నీరు రావడంతో నీటి మట్టం 404.30 అడుగులకు చేరుకుంది. ఇన్ ఫ్లో 1500 క్యూసెక్కులు, ఉందని డ్యామ్ అధికారులు తెలిపారు దీంతో ప్రాజెక్టు అధికారులు ఒక గేటు ఎత్తి 1000 క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేశారు. కిన్నెరసాని పరీవాహక ప్రాంత ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని ప్రాజెక్టు అధికారులు కోరారు.

# ఉత్సాహపూరిత వాతావరణంలో టీయుడబ్ల్యూజె జిల్లా మహాసభలు

## -అధ్యక్ష, కార్యదర్శులుగా ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**







టియుడబ్ల్యూజె (ఐజెయు) ఖమ్మం జిల్లా నాల్గవ మహాసభలు అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో జరిగాయి. వైరాలోని శబరి గార్డెన్స్లో జరిగిన మహాసభల్లో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఏనుగు వెంకటేశ్వరరావు, కార్యదర్శిగా -మైసా పాపారావు, కోశాధికారిగా నాగండ్ల శివానందలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు, పాపారావులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ప్రధానంగా అక్రిడేషన్లు, హెల్త్ కార్డులతో పాటు ప్రధానంగా నివాస -స్థలాల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. ఉపాధ్య క్షులుగా సామినేని కృష్ణమురారి, ఎస్ కె మోహినుద్దీన్, పోలంపల్లి -నాగేశ్వరరావు, తాతా శ్రీనివాసరావు, గోపాలరావు, సహాయ కార్యదర్శులుగా ఖాదర్, సత్యనారాయణ, బాలస్వామి, ఆలస్యం అప్పారావు, "ఆనం చిన్ని రామారావుతో పాటు జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

**రాంనారాయణ, మురారిని సన్మానించిన యూనియన్ బాధ్యులు :** యూనియన్ మహాసభలకు సహకరించిన టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, సీనియర్ నాయకులు సామినేని కృష్ణమురారిని శుక్రవారం సన్మానించారు. స్థానిక జెడ్పి హాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సన్మానం జరిగింది. ఈ -సందర్భంగా రాంనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత యూనియన్ పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరవాది రవీంద్రశేషు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నర్వనేని వెంకట్రావు, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, జిల్లా మాజీ అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు మామిడాల భూపాల్, నగర -అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, చారి, యూనియన్ బాధ్యులు ఎస్ కె మోహినుద్దీన్, తాళ్లూరి మురళి, నామ పురుషోత్తం, ఏలూరి వేణుగోపాల్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# వైరా స్పోర్ట్స్ & కల్చరల్ అసోసియేషన్ ప్రారంభోత్సవం

**వైరాసూర్యా మేజర్ న్యూస్ః-**



వైరా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ప్రారంభోత్సవ వేడుక ఆహ్వానం :-వైరాలో కళాకారులనుక్రీడాకారులను ప్రోత్సహించాలనే సత్ సంకల్పంతో వైరా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఏర్పాటు చేయడం జరిగింది.తేదీ 27.07.2025 న ఆదివారంసాయంత్రంగం.6.00 లకువైరా మజీద్ రోడ్ నందు గల ఎన్ వి ఎస్ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందువైరాస్పోర్ట్సుఅండ్ కల్చరల్ అసోసియేషన్ ను,వైరా నియోజకవర్గ శాసనసభ్యు లుమాళోత్ రాందాస్ నాయక్ ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వైరా సీనియర్ కళాకారులకు మరియు భగవద్గీత కంఠస్థ పారాయణంలో బంగారు పతకాన్ని సాధించిన మహిళా మణులకు"సన్మాన" కార్యక్రమం.కలదు .తదుపరిప్రముఖ గాయని గాయకులు ఖమ్మం వారిచే సంగీత విభావరి వీనుల విందైన పాటలు మరియు చిన్నారులచే నృత్య ప్రదర్శన కలదు. కావున మనవైరాపట్టణ మరియు పరిసర గ్రామ ప్రజలు కళాకారులు కళాభిమానులు క్రీడాభిమానులుహాజరై ఈ కార్యక్రమానికి కట్టా. కృష్ణార్జునరావు. నూతి సత్యనారాయణ. చల్లా కృష్ణారావు. షేక్ పాషా. డి. కుటుంబరావు వి వెంకటేశ్వరరావు. సిహెచ్.వెంకటేశ్వరరావు. టీ.జి కే రెడ్డి. వి. చక్రవర్తి. తదితరులు కార్యక్రమాన్నివిజయవంతంచేయగలరని కోరుచున్నాము.

# ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలి...

### -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### -డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతంలో ఫీవర్ సర్వే నిర్వహణ

### - సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల పై సమీక్షించిన అదనపు కలెక్టర్






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రతి ఫీవర్ కేసును వైద్య సిబ్బంది ఫాలో అప్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, శుక్రవారం సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు పారిశుద్ధ్య నిర్వహణ చాలా కీలకమని అన్నారు. మండలంలో వైద్య అధికారి, ఎంపిడిఓ, ఎంపిఓ సమన్వయంతో పని చేయాలని, క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు ఫీల్డ్ లెవల్ అందుబాటులో ఉండాలని అన్నారు.సీజనల్ వ్యాధులు లక్షణాలు గల వారికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, వ్యాధికి గురైన వారికి చికిత్స అందించడంతో పాటు ఆ ప్రాంతంలో ఫీవర్ సర్వే నిర్వహించాలని, ఆ ప్రాంతంలో 150 ఇండ్లకు అన్ని వైపులా ఫాగింగ్ చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ఆశా కార్యకర్త వద్ద 20 ఆర్.టి.జి. నిర్ధారణ కిట్లను అందించాలని, ఫీవర్ సర్వే సమయంలో లక్షణాలు గల వారికి క్షేత్ర స్థాయిలో పరీక్షలు నిర్వహించేలా చూడాలని అన్నారు. ఆశా కార్యకర్తలు గ్రామాలలో ఎక్కడ గుంతలు, నీటి నిల్వ ఉన్నచోట్ల దోమలు వ్యాప్తి కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో డెంగ్యూ పాజిటివ్ కేసు ప్రైవేట్ ఆస్పత్రిలో నమోదైన మనకు సమాచారం అందేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి ఆసుపత్రి ఔట్ పేషెంట్ లో నమోదయ్యే ఫీవర్ కేసులను ఈ.పి.హెచ్.ఎం.ఎస్. పోర్టల్ లో నమోదు చేయాలని, ఫీవర్ కేసులను ఏ.ఎన్.ఎం. లు ఫాలో అప్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. లోతట్టు ప్రాంతాలలో రెగ్యులర్ గా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని అన్నారు. డెంగ్యూ నిర్ధారణ జరిగిన ప్రతి పేషంట్ కు అవసరమైన చికిత్స కట్టుదిట్టంగా అందించాలని అన్నారు. పి.హెచ్.సి వద్ద అవసరమైన మందులు, లిక్విడ్స్ అందుబాటులో పెట్టాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యనిర్వహణకు స్థానిక సంస్థల అధికారులు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని, ప్రతి రోజూ పారిశుధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. రోడ్లపై నీరు నిల్వ ఉండే డ్రైనేజీలు, ఇతర గుంతలలో పెద్ద ఎత్తున ఆయిల్ బాల్స్ వేయాలని అన్నారు. రాబోయే 2 వారాల్లో ప్రతి గ్రామపంచాయతీ ఓ.హెచ్.ఎస్.ఆర్. దగ్గర పరీక్షలు నిర్వహించాలని అన్నారు. వాటర్ ట్యాంకర్ లను రెగ్యులర్ గా శుభ్రం చేయాలని, త్రాగునీటి క్లోరినేషన్ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో కలుషిత త్రాగునీటి సంబంధిత సమస్యలు ఎక్కడా రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలో ఉండే విద్యా సంస్థల్లో పారిశుధ్య నిర్వహణకు స్థానిక సంస్థలు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో రెగ్యులర్ హెల్త్ చెకప్ నిర్వహించాలని అన్నారు. సీజనల్ వ్యాధులు అరికట్టడంలో ఎక్కడైనా నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, డీపీఓ ఆశాలత, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్,డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, డివిజనల్ పంచాయతీ అధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్లు,ఎంపీడీఓలు, వైద్య అధికారులు, ఎంపీఓలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ పండుగను అందరం నిర్వహిద్దాం..

### -జాతి ఐక్యత ను చాటుదాం..తేజవత్

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



తీజ్ పండుగను తెలుగు రాష్ట్రాల లోని అన్ని ప్రాంతంలో నిర్వహించి జాతి యొక్క ఐక్యతను సాటలని ఆలిండియా బంజారాల సేవా సంఘం ఎడ్యుకేట్ మెంబర్ తేజావత్తు నరసింహారావు నాయక్ గిరిజనులకు పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్య పత్రిక విలేకరుతో ఆయన మాట్లాడుతూ.. తీజ్ పండుగ అనేది కుల ఆచారంతో వచ్చే పండుగని కట్టుబొట్టు జాతి సంస్కృతను పెంపొందించేందుకు కనిపించే వేషధారణతో తీజ్ పండుగను ఘనంగా నిర్వహిస్తామని ఈ నేపథ్యంలోనే తెలుగు రాష్ట్రాల్లో ఉన్న బంజారాల సంస్కృతిని పెంపొందించిన ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. సంస్కృతి సంప్రదాయాలను పవిత్రంగా ప్రకృతిని పూజించడం ప్రేమించడం బంజారాల ప్రత్యేకమని తెలిపారు. బంజారా లు ఘనంగా నిర్వహించే ఈ యొక్క పండగ విశిష్టతను ఆయన వివరించి ఆగస్ట్ 2న శుక్రవారం గవు గాలేరో (గోధుమల నానబెట్టుట) 3న తీజ్ భోయోరో,4న ఆదివారం బోరేడు తీజ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారు ఆ తరువాత ఆగస్టు 8న డా మొలి తీజ్ 9న గణ్ గోర్ తీజ్ తో పాటు చివరిగా ఆగస్టు 10న తీజ్ వేరాయోర్(కడావొ తీజ్,తీజ్ నిమజ్జనంతో పండగ ముగింపు జరుగుతున్నది. ఎక్ జాత్, ఏక్ వాత్ జై బంజారా జై భవాని జై జై సేవాలాల్ అంటూ ఈ యొక్క ఉత్సవాన్ని బంజర కమ్యూనిటీ వారు ఘనంగా నిర్వహించుకుని తొమ్మిది రోజులు పాటు జరుగుతూ ఉన్న పండుగకు బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం వేడుకలో ఘనంగా నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

# గోడ పత్రిక ఆవిష్కరించిన తహశీల్దార్

**కల్లూరు జులై25(సూర్య న్యూస్):**



కల్లూరు లోని విజ్ఞాన్ విద్యానికేతన్ హై స్కూల్ యందు తెలంగాణ ప్రభుత్వ సార్వత్రిక విద్యాపీఠం అడ్మిషన్లకు సంబంధించిన గోడ పత్రికను మండల తహసిల్దార్ పులి. సాంబశివుడు శుక్రవారం ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనివార్య కారణాల వల్ల గాని, ఆర్థికపరమైన కారణాల వల్ల గాని చదువు మధ్యలో మానేసి 14 సంవత్సరాలు నిండిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సర్టిఫికెట్ రెగ్యులర్ సర్టిఫికెట్ తో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ కె. పుల్లారావు, ఉపాధ్యాయులు ఎస్.కె నాజీ,ఉబ్బన పుల్లారావు,జి రవికాంత్ తరితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 25 :**



మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన చిత్రాల సింధూర్ గత 20 రోజుల కిందట ఆర్థిక ఇబ్బందుల వలన హైదరాబాదులో గల మియాపూర్ లో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న విషయము పాఠకులకు విదితమే అందులో భాగంగా మృతి చెందిన మా ప్రియ మిత్రుడు కుటుంబానికి మా పదవ తరగతి మిత్ర బృందం 2005 బ్యాచ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల చెన్నూరు తరపున రూ 1,00000 రూపాయలను పిల్లల పేరు మీద చెరొక రూ 50 ,000 రూపాయలను కల్లూరు లోని పోస్టు ఆఫీసులో శుక్రవారం ఫిక్సడ్ డిపాజిట్ చెయ్యటం జరిగింది ఈ కార్యక్రమలో మా మిత్రుడి అమ్మ నాన్న చంద్రశేఖర్ ఉష సమక్షములో ఫిక్సడ్ డిపాజిట్ చెయ్యటం జరిగింది మా మిత్రుడికి భార్య రాణి వీరి ఇరువురు మధ్య 7 సంవత్సరముల కుమారుడు చిరంజీవి కవీష్ సాయి 4 సంవత్సరముల కుమార్తె చిరంజీవి గ్రీష్మిత ఉన్నారు మా మిత్రుడు సింధూర్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మా పదవ తరగతి మిత్రులందరికి పేరుపేరునా హృదయపూర్వక దన్యవాదములు తెలిపారు వీరిని చూసి గ్రామంలో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు జాలా శేషగిరిరావు వల్లబోయిన మురళీ తోడేటి సురేష్ పోట్రు పుల్లారావు తదితర మిత్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేసిన:- టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు.

**వైరా సూర్య మేజర్ న్యూస్ః-**





వైరా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డు మాటూరుపేట నందు ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారుల కోరిక మేరకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు ముగ్గులు పోసి శంకుస్థాపన చేసి ప్రారంభించారు.

రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఒక కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు మాత్రమే ప్రజల బాగోగులు సంక్షేమాలపై దృష్టి సాధిస్తాయని గతంలో రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి.ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని ఆ తర్వాత పరిపాలించిన ప్రభుత్వం టిఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయకుండా డబల్ బెడ్ రూమ్ వంకతో ప్రజలను మభ్యపెట్టిందని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి,నాయకత్వంలో, వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రామదాస్ నాయక్,నిరంతరం పేద ప్రజల కోసం తపిస్తూ వైరా మున్సిపాలిటీ పరిధిలో సుమారు 400 ఇల్లందు మంజూరు చేశారని, ఇందిరమ్మ ఇల్లు అనే కార్యక్రమం నిరంతర ప్రక్రియను అని రానున్న మూడున్నర సంవత్సరాలలో కూడా వైరా నియోజకవర్గానికి పెద్ద ఎత్తున ఇల్లు వైరా ఎమ్మెల్యే రామదాసు నాయక్. తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పానం భాస్కర్, గుత్తికొండ వీరబాబు, యామాల భాస్కర్, పాగోలు హరీష్, గుడిమల్ల సతీష్, యామాల కిరణ్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 26 జూలై 2025

# విద్యార్థులు మొక్కలు పెంచటం మంచి అలవాటు

**-సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్**




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు మొక్కలు పెంచటం మంచి అలవాటు ప్రతీ ఒక్కరూ అలవర్చుకోవాలని సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాల ప్రిన్సిపాల్ మిక్కిలి జోసెఫ్ సూచించారు.మండల కేంద్రంలోని కొత్తకొత్తూరు పాఠశాల కు చెందిన విద్యార్థి షేక్ కుదుష్యా పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం పాఠశాల ఆవర ణలో మొక్కలు నాటారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతీ పుట్టిన రోజు సందర్భంగా మొక్కను నాటటం చాలా మంచి అలవాటు అన్నారు. పుట్టిన రోజు పేరుతో డబ్బులు వృధా చేయ టం...సమయం ను వృధా చేస్తున్న తరుణంలో చిన్నారి మొక్కను నాటే లక్ష్యం ను ఎంచు కోవటం చాలా సంతోషం అన్నారు. చిన్నారి ని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చిన్నారి తండ్రి షేక్ ఖాసిం సాహెబ్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బిజెపి అధ్యక్షుని కలిసిన మండల బిజెపి నాయకులు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి జూలై 25) సింగరేణి మండల బిజెపి నాయకులు తెలం గాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ రామచంద్ర రావు హైదరాబాదులో మర్యాదపూర్వంగా కలవడం జరి గినది. సింగరేణి మండల సమస్యలను వారికి తెలియజేసారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సింగరేణి మండలం మన బిజెపి పార్టీ తరపున ఒక పంచాయతీలో కొన్ని పంచాయితీలో గెలుచుకుంటామని కల్తీ రాంప్రసాద్ మండల నాయకులు ఒక నారాయణ వారికి తెలియజేశారు .ఖమ్మం జిల్లా బిజెపి అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్ జిల్లా సీనియర్ నాయకులు తురక నారాయణ పూనం ప్రదీప్ కల్తీ మనోహర్ తదితరులు పాల్గొన్నారు

# నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచే నాయకుడు 'కేటీఆర్'

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**



నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచే నాయకుడు కేటీఆర్ అని టిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు అన్నారు. గురువారం రాత్రి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలోకి రానున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జెర్రిపోతుల రవీందర్, మాజీ ఎంపీటీసీ చేపూరి సునీత, మండల బిఆర్ఎస్ యూత్ ఉపాధ్యక్షులు గుడిద శ్రీరామ్, ఆ పార్టీ గ్రామ అధ్యక్షులు వంగల కృష్ణ, నాయకులు రామిశెట్టి రవి, సాదినేని కిషోర్, సాధినేని వెంకటయ్య, మడుపల్లి వెంకటేశ్వర్లు, స్వామి దాసు తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్ల బలోపేతానికి కేంద్రం ఏం చర్యలు చేపడుతోంది..?

**- కనీసం 80 శాతం మరియు 20శాతం లోపు పని దినాలు నిర్వర్తించిన కేంద్రాలు ఎన్ని ఉన్నాయి..?**

**- అప్ గ్రేడ్ పనుల పురోగతి, నిధుల వివరాలు తెలపండి**

**-లోక్ సభలో కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**



ఢిల్లీ: అంగన్ వాడీ సెంటర్ల బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం ఏం చర్యలు చేపడుతోందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భ ంగా.. శుక్రవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. కనీసం 80 శాతం ఆ తర్వాత 20 శాతం లోపు పనిదినాలు నిర్వర్తించిన కేంద్రాలు, అలాగే.. అప్ గ్రేడ్ పురోగతి, నిధుల వివరాలు తెలపాల్సిందిగా కోరారు. దీనికి కేంద్ర మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వక సమాధానమిచ్చారు.లి పోషణ్ ట్రాకర్ డేటా ప్రకా ం..2024 నుంచి ఈ ఏడాది జూన్ నాటికి కనీసం 80 శాతం పని దినాలు నిర్వర్తించిన సెంటర్లు దేశవ్యాప్తంగా.. 11,88,217 ఉండగా ఇందులో తెలంగాణవి 32,551 ఉన్నాయని, 20 శాతం లోపు తెరిచిన సెంటర్లు దేశవ్యాప ్తంగా 29,830 ఉండగా.. తెలంగాణవి 386 కలవని కేంద్ర సహాయ మంత్రి తెలిపారు. మొత్తం 12,71,520 సెంటర్లకు తాగునీటి సౌకర్యం కలదని, మరుగు దొడ్డి సౌకర్యం ఉన్న కేంద్రాలు 10,60,429, వంట షెడ్డు కలిగినవి 9,32,777 సెంటర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఇక అప్ గ్రేడ్ కు సంబంధించి..2లక్షల సెంటర్లు ఎంపికయ్యాయని, ఇందులో తెలంగాణకు సంబంధించి 5,008 ఉన్నాయని, కేంద్రం రూ.30 కోట్లు కేటాయించగా... రూ. 2.7 కోట్లు మంజూరు చేసినట్లు ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

# మొక్కలు నాటిన వైరా ఎమ్మెల్యే.. రామదాసు నాయక్

**-మండల కేంద్రంలో ఘనంగా వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ జన్మదిన వేడుకలు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి జూలై 25)సింగరేణి మండలంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం సింగ రేణి మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలు పలు కార్యక్రమాలను నిర్వహి ంచారు. కారేపల్లి సంత అవరణం, కారేపల్లిలో దుగ్గినేని చంద్రశేఖర్ నూతనంగా ప్రారంభించిన వెంచర్ లో వైరా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. కారేపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను జరిపారు. ఎమ్మెల్యే కేక్ కట్ చేయగా నాయకులు ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. గేటురేలకాయలపల్లిలోమాజీ సర్పంచ్ బానోత్ సక్రాం ఆధ్వర్యంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ పుట్టిన రోజు వేడుకను జరిపారు. ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి గ్రామస్తులకు స్వీట్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సరట్ల రోషయ్య, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల,తలారి చంద్రప్రకాశ్, ఇమ్మడి తిరుపతిరావు,మేదరి వీరప్రతాఫ్, బానోత్ దేవ్లానాయక్, డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, గుగులోత్ భీముడు,ఆలోత్ ఈశ్వరినందరాజ్, పెద్దబోయిన ఉమాశంకర్, అజ్మీర ఈర్యా, మహమ్మద్ యాకూబ్ అలీ, పొలగాని శ్రీనివాస్, వాంకుడోత్ గోపాల్, మాలోత్ బావుసింగ్, ఆదెర్ల రాములు, కడియాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీరో ఎన్ రోల్ మెంట్ ఉన్న పాఠశాలలో అత్యధిక మంది

# విద్యార్థులను నమోదు చేసి పున: ప్రారంభించిన మండల విద్యాశాఖాధికారి కి ఘన సన్మానం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




ఖమ్మం జిల్లాలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణి పర్యటన సందర్భంగా, గత రెండు సంవత్సరాలుగా జీరో ఎన్రోల్మెంట్ తోమూతబడిన పిఎస్ రుద్రంకోట పాఠశాలను 22 మంది విద్యార్థులతో తిరిగి ప్రారంభించిన సందర్భంగా, 2024 25 విద్యా సంవత్సరం బడిబాట సందర్భంగా ఖమ్మం అర్బన్ మండలంలో దాదాపుగా 2533 మందికి పైగా విద్యార్థులను చేర్పించిన సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి చే సత్కారం పొందిన ఖమ్మం అర్బన్ మండల విద్యాశాఖ అధికారి కారిణి శ్రీమతి కె శైలజ లక్ష్మీ కి ఖమ్మం అర్బన్ మండలం పి ఆర్ టి యు అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు బి రవికరణ మనఃపూర్వక అభినందనలు, తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ విద్యాసంవత్సరం జిల్లాలోనే అత్యధిక ఎన్రోల్మెంట్ సాధించిన మండలంగా ఖమ్మం అర్బన్ మండలం గుర్తింపు పొందిందని, అదేవిధంగా సకాలంలో పాఠ్య పుస్తకాలు ,యూనిఫార్మ్, నోటు పుస్తకాలు ,వర్క్ పుస్తకాలు అన్ని పాఠశాలలకు అందాయని తెలిపారు . అదేవిధంగా నాణ్యమైన రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు సిబ్బంది సత్యనారాయణ ,మరీదు సైదులు, పారుపల్లి వెంకటేశ్వర్లు ,అచ్యుతరావు, మురళీకృష్ణ, నవీన్ కుమార్, యు సత్యనారాయణ, రాజశేఖర్, ప్రసాద్ ,రాంబాబు, ఝాన్సీ రాణి ,ధనలక్ష్మి ,వెంకట కుమారి, సునీత ,జయలలిత, జయ, జి జ్యోతి తదితరులు పాల్గొన్నారు,.

సూర్య
www.suryaa.com
శనివారం 26 జూలై 2025

# కష్టపడే కార్యకర్తలకు మంచి పదవులు వస్తాయి...

**-ప్రజల అభివృద్ధి కోసమే నూతన మున్సిపాలిటీ**

**-పార్టీలకు అతీతంగా ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటాం , -పదవుల కోసం ఎవరి దగ్గరకు వెళ్ళనవసరం లేదు**

**-గుర్రాలపాడు సభలో మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు..**



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోట్లాది రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి పనులను నిర్వహించడం గర్వించదగ్గ విషయమని ఎదులాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందుకూరి వెంకట నారాయణ అన్నారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుర్రాలపాడు, బారుగూడెం, గొల్లగూడెం తదితర వార్డుల్లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. నూతన మున్సిపాలిటీ రావడం ప్రజల అభివృద్ధి కోసమేనని, గతంలో గ్రామాలుగా ఉండటం వలన తక్కువ మోతాదులో నిధులు ప్రభుత్వం నుండి వచ్చాయని ఆ విధంగా వస్తున్న అరకొర నిధులతో పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు నిర్వహించకపోవడంతో గ్రామాలు వెనుకబడి పోయాయన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని మంత్రి పొంగులేటి ప్రత్యేక పంచాయతీలను ఒక తాటిపైకి తీసుకొని వచ్చి ఎదులాపురం మున్సి పాలిటీగా నామకరణం చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారన్నారు. వెనువెంటనే రేవంత్ రెడ్డి సర్కారు మంత్రి సిఫారసు కు అనుకూలంగా నూతన మున్సిపాలిటీగా ఏదలాపురాన్ని ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. ఆ దిశగానే ఎన్నడూ లేని విధంగా ఈ విలీన పంచాయతీలకు కోట్లది రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం వెచ్చించడం శుభ పరిణామం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజా శ్రేయస్సు కోసమే పని చేస్తుందన్నారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేస్తున్న ప్రతి కార్యకర్త కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. కష్టకాలంలో పార్టీని నమ్ముకొని పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే విధంగా మంత్రి పొంగులేటి పాటుపడుతున్నారన్నారు. పార్టీని నమ్ముకొని ఉన్న కార్యకర్తలకు మంచి పదవులు వస్తాయన్నారు. పదవుల కోసం ఎవరి దగ్గరికి వెళ్ళనవసరం లేదని పనిచేసే కార్యకర్తల ఇంటికే పదవులు వస్తాయని విషయాన్ని కార్యకర్తలు గుర్తుంచుకోవాలన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ లో ఉన్న 33 డివిజన్లో అధ్యక్ష, కార్యదర్శులను పార్టీ నియమించాలనీ ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీని కోసమే మంత్రి పొంగులేటి ఆదేశాలతో విలీన పంచాయతీల్లో పార్టీ సమావేశాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే శుక్రవారం బారుగూడెం, గొల్లగూడెం, గుర్రాలపాడు గ్రామాల్లో పార్టీ సమావేశాలను ఏర్పాటు చేసి కార్యకర్తల అభిప్రాయం మేరకు అధ్యక్ష కార్యదర్శులను నియమించడం జరిగిందన్నారు. మిగిలిన కార్యవర్గాన్ని అధ్యక్ష కార్యద ర్శులు సమిష్టిగా కూర్చొని అభివృద్ధి కోసం కష్టపడి పని చేస్తున్న కార్యక ర్తలను గుర్తించి మిగిలిన పదవులను వారికి ఇవ్వాలని ఆయన కోరారు..

**డివిజన్ల వారీగా అధ్యక్ష కార్యదర్శులు వీరే...**
18వ డివిజన్ (బారు గూడెం) అధ్యక్షునిగా కొంపెల్లి మహేష్, కార్యదర్శిగా మారబోయిన అజయ్, 19వ డివిజన్ ( గొల్లగూడెం) అధ్యక్షునిగా మాలాది మల్లయ్య, కార్యదర్శిగా సత్తి యాకయ్య, 7వ డివిజన్ అధ్యక్షునిగా బొల్లం నాగయ్య, కార్యదర్శిగా కర్లపూడి శ్రీను, కత్తి రాము లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (అడ్వకేట్) పొన్నగంటి యాకూబ్, హసేన్, కొన్ని సీతారా ములు బొల్లం వెంకన్న, సంగాని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు...

# భూ భారతి దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయాలి.. అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**-భూభారతి సమస్యలను తాసిల్ ఆఫీసులో ఆకస్మికతనికీలు చేసిన అదనపు కలెక్టర్.. శ్రీనివాసరెడ్డి**





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి జూలై 25)సింగరేణి మండల కేంద్ర ంలో ని తాసిల్దార్ కార్యాల యంలో ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తాసిల్దార్ ఆఫీస్ ఆకస్మికతనిక భూ భారతి క్రింద భూ సమస్యల పరిష్కారానికి స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్ కామేపల్లి, సింగరేణి మండలాల తహసీల్దార్ కార్యాలయాలను శుక్రవారం తనిఖీ చేసి, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. దరఖాస్తులకు సంబంధించి భూ భారతి ఆన్లైన్ పోర్టల్ లో నోటీసుల జారీ చేయాలన్నారు. భూ భారతి పోర్టల్ నియమ నిబంధనల మేరకు దరఖాస్తులపై పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తులకు నోటీసులు జారీ, ఆన్లైన్ నమోదు ప్రక్రియ పై అదనపు కలెక్టర్, అధికారులకు సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కామేపల్లి, సింగరేణి మండల తహసీల్దార్లు సిహెచ్. సుధాకర్, ఏ. రమేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# 24 డివిజన్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టంగా చేపట్టిన సొంతింటి కల పట్టాలు పంపిణీ

**-24వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సొంత స్థలం ఉండి అర్హులైన ప్రతి పేదవాడు సొంతంగా ఇల్లు నిర్మించుకోవాలనే కలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేయ బోతుంది మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు దీనికి సంబంధించిన పట్టాలను బోనకల్ క్రాస్ రోడ్ ఆఫీస్ నందు స్థానిక 24వ డివిజన్ కార్పొరేటర్ చకమర్తపుమురళి చేతుల మీదుగా 15 మంది లబ్దిదారులకు అందజేసారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అభయహస్తంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద కొత్తగా ఇల్లునిర్మించుటకు రూ.5,00,000/- ఆర్ధిక సహాయం (పూర్తి సబ్సిడితో ) మంజూరు చేయడమైనది . ఈ మంజూరు ఉత్తర్వులు అందిన 45 రోజుల లోపు ఇంటి నిర్మాణము పనిని మొదలు పెట్టి సంవత్సరములోపు ఇంటిని పూర్తి చేసుకోవలె , ఇంటి నిర్మాణము 400 చదరపు అడుగుల విస్తీర్ణము తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా ఆర్ సి సి స్లాబుతో నిర్మించుకోవాలి , రెండు గదులతో పాటు వంట గది , మరుగుదొడ్డి తప్పనిసరిగా నిర్మించాలి , తదుపరి లబ్దిదారుడు అనర్హతగా తేలినా , నిభందనలకు విరుద్దముగా ఇల్లు నిర్మించినట్టు తేలినా ఇంటి మంజూరును రద్దు చేస్తూ అప్పటి వరకు చెల్లించిన బిల్లుల మొత్తము . ఆర్.ఆర్ చట్ట ప్రకారము తిరిగి వసూలు చేయబడుతుంది , ఇంటి నిర్మాణమునుకు మంజూరైన రూ. 5,00,000/- లకు ఈ క్రింద చూపబడిన నిర్మాణ దశలలో లబ్దిదారునకు బిల్లులు చెల్లించబడతాయి . మొదటి బిల్లు బేస్మెంట్ నిర్మించిన తర్వాత 1,00,000/- రూపాయలు , రెండవ బిల్లు గోడలు కట్టిన తర్వాత 100000/- రూపాయలు , మూడవ బిల్లు స్లాబ్ వేసిన తర్వాత 200000/- రూపాయలు చివరి బిల్లు ఇంటి నిర్మాణం పూర్తి అయినా తర్వాత 100000/- రూపాయలు (మరుగుదొడ్డి , ప్లాస్టరింగ్ , తలుపులు అమర్చిన తర్వాత వస్తుందని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో గంగిశెట్టి శ్రీనివాస్ , షేక్ గౌస్ , నాగాటి చంద్రశేఖర్ , రేఖ లక్ష్మణ్ , వరద వెంకన్న ,సురపనేని సురేష్, పోలూరి నాగార్జున , మునిశెట్టి మహేష్ , సూరపనేని సురేష్ , మహిళా నాయకురాలు రేఖ భార్గవి , మరికంటి అనుష , జోయ , పొనుగోటి స్వప్న తదితరులు పాల్గొన్నార

# కాంటాక్ట్,అవుట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

**-జిల్లా సహాయ కార్యదర్శి ఏరియా కార్యదర్శ పగిడి కత్తుల రామదాస్**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
కార్మికులకు పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని పని వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ టియుసి రాష్ట్ర కమిటీ పిలుపుతో శుక్రవారం నేల కొండపల్లి మండల తాసిల్దార్ కార్యాలయం ముందు టి యు సి ఐ( ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా)ఆధ్వర్యంలో ధర్నా చేసి జీవో నెంబర్ 282 ని రద్దు చేయాలని 10 గంటల పని దినాన్ని రద్దు చేయాలని ఎనిమిది గంటల పని ని కొనసాగించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని నేలకొండపల్లి తాసిల్దార్ వెంకటేశ్వరరావుకు అందజేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి యు సి ఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి ఏరియా కార్యదర్శ పగిడి కత్తుల రామదాస్ మాట్లాడుతూ...దేశంలో కార్మిక వర్గానికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల రెగ్యులర్ చేయాలని కోరారు.గ్రామపంచాయతీ,వైద్య విద్య, విద్యుత్ కేజీబీవీ తదితర ప్రభుత్వ రంగాల్లో పనిచేసే వర్కర్స్ శ్రమదోపిడికి గురవుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో కార్మికులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చిందని తెలిపారు.హామీ దృష్ట్యా కార్మికుల అందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారం కోసం 31న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ పాలేరు ఏరియా నాయకులు పెదపాక వెంకన్న,పసుపులేటి సైదులు,పిచ్చయ్య,హిరాలాల్ వెంకటేష్,అనిత, వీరకుమారి దుర్గారావు,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో అన్నప్రాసన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కన్నం వైష్ణవి

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**
స్థానిక 46 డివిజన్ పరిధిలోని జూబ్లీపురలోని అంగన్ వాడి కేంద్రాలలో ఈరోజు సామూహిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందని పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు అంగన్వాడి సిబ్బంది సహకరిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. చిన్నపిల్లలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు సంస్కారం మరియు ఆహారపు అలవాట్లు మిగతా పోషణ సంబంధిత విషయాలు నేర్పబడతాయి. కావున పిల్లలని అంగన్వాడి కేంద్రాలకు పంపడం ద్వారా వారి భవిష్యత్తు కు బంగారు బాటలు వేసినట్లు అవుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంధ్య, హెల్పర్ జయలక్ష్మి స్థానిక మహిళలు బర్మ పెంటమ్మ, మిరియాల లక్ష్మమ్మ, గొట్టిపార్తి నవ్య, సుధగాని రాధిక, బండ పుష్పావతి, షేక్ ఖాసింబి తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలపై అవగాహన ఉండాలి...

**ఎస్సై సిహెచ్ చంద్రశేఖర్..**





**అన్నపురెడ్డిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)** – విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన ఉండాలని, విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండి గురుకుల అభివృద్ధికి అధ్యాపకులతో కలిసి కృషి చేయాలని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సిహెచ్ చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు బాపులే బీసీ సంక్షేమ డిగ్రీ గురుకుల కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ షేక్ బురాన్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ ఎన్నికలు ఏర్పాటు చేశారు. గురుకుల కళాశాలను స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సందర్శించి, విద్యార్థుల అకాడమీకు కౌన్సిలర్ ఎన్నికల ప్రక్రియను పరిశీలించి ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు సలహాలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరు విభాగాల్లో 23 మంది విద్యార్థులు అభ్యర్థులుగా పోటీ చేశారని, వారిలో ఆరుగురు విజయం సాధించారన్నారు.ఎన్నికలను ప్రజాస్వామ్య పద్ధతిలో, మొబైల్స్ ను వినియోగించి అభ్యర్థులను ఎన్నుకున్నారని తెలిపారు. విద్యార్థి దశ నుంచే ఎన్నికలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ప్రజా పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## నూతన సిఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**– ఇల్లందు ఎస్‌హెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన తాటిపాముల సురేష్ ను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా శాలువ, బొకే లతో సత్కరించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ బానోతు రాంబాబు మాట్లాడుతూ ఇల్లందు మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి అవాంతరాలు ఎదురు కాకుండా కాపాడుతారన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు, మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము, నాయకులు పూనెం సురేందర్, తాటి భిక్షం, మూతి క్రిష్ణ, అరెం కిరణ్, కాకటి భార్గవ్, బానోత్ శారద, మాజీ సర్పంచ్ లు తాటి పద్మ, పాయం స్వాతి, పాయం లలిత, దండుగుల శివ, బండి ఆనంద్, సప్పిడి ప్రవీణ్, బానోత్ నాగార్జున్, పడిగ సంపత్, బానోత్ చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

## వైద్యశాల ఆవరణలో ఔషధ మొక్కలు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)**– టేకులపల్లి మండలంలోని సులానగర్ ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో ఔషధ మొక్కలను శుక్రవారం వైద్యాధికారి దినేష్ ఆధ్వర్యంలో నాటారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులా నగర్ ఆవరణలో 100 మునగ మొక్కలు,100 ఇతర రకాలు, ఔషధ మొక్కలు నాటడం జరిగిందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి .జయలక్ష్మి, ఎంపీడీవో. మల్లీశ్వరి, వైద్యాధికారులు . కంచర్ల వెంకటేష్ ,మధు వరుణ్ లు స్వయంగా మొక్కలు నాటి వాటి ఆవశ్యకతను వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు వజ్జా పార్వతి, పాయం శ్రీనివాస్, స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్వేత, పబ్లిక్ హెల్త్ నర్స్ చంద్రకళ ,ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్లు గుజ్జా విజయ ,కౌసల్య ,సింగ్ ,నాగు బండి వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే మన ఎమ్మెల్యే





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)**– గత బి ఆర్ ఎస్ సర్కార్ హయాంలో ఐదేళ్లలో ఏనాడు ఎమ్మెల్యే ని కలిసే అవకాశం ప్రజలకు లభించలేదని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో ప్రజల వద్దకే ఎమ్మెల్యేలు మంత్రులు వస్తున్నారని తెలిపారు. శుక్రవారం ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని1-24 వార్డులలో కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల ఇల్లులకు వెళ్లి స్వయంగా చెక్కులను, రేషన్ కార్డులను అందించి ప్రతి వార్డు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ పరిష్కార దిశగా ముందుకు వెళ్లాలని అధికారులను సూచించారు.ఈ సందర్భంగా అడుగడుగునా జననేతకు జనం నిరాజనం పడుతూ హారతులు ఇస్తూ ఘన స్వాగతం పలికారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ మున్సిపల్ చైర్మన్లు దమ్మలపాటి వెంకటేశ్వర్లు, యదలపల్లి అనసూయ, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు జె వెంకటేశ్వర్లు,పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, కార్యదర్శి జాఫర్, హరిహర క్షేత్ర చైర్మన్ గందే సదానందం, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్స్ పత్తి స్వప్న, వార రవి, అంకపాక నవీన్, ఆజాం, కొక్కు నాగేశ్వరరావు,1-24 వార్డుల కార్యకర్తలు: సైదా మియా, ఎర్రసంగి ఎంకన్న, బొత్స ఎంకన్న, విజయ, మున్నా, చిల్లా భారతి, నాని, కుమార్, శంకర్, శ్రీను, కమల్ కోరి, గోపగాని రాజు, పడిదల నవీన్, రవిశంకర్, మెరుగు కార్తీక్, స్వీటీ శీను, ఎల్లయ్య, గోచికొండ శ్రీదేవి, లోకేష్, పెద్దినేని హరినాథ్ బాబు, పందు, రాకేష్, బక్కతట్ల వెంకన్న, బొల్లి రాజు, వాసుదేవ్, చిన్ని సింగ్, సుదర్శన్ కోరి, ఉలింగ సతీష్, జీవి భద్రం, లింగంపల్లి శ్రీనివాస్, రవి, పెండ్యాల రాజు, కంచర్ల శీను, పందిళ్ళ వెంకటేశ్వర్లు, అను బాబు, యూత్ కాంగ్రెస్ ఈసం లక్ష్మణ్, నిలవు రమేష్, చిన్ని, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, బండి ఆనంద్, డి శివకుమార్, మేకల రాజేష్, వీర, పింగిలి నరేష్, మహిళా కమిటీ, యూత్ కాంగ్రెస్, ఐఎన్టీయూసీ నాయకులు, పట్టణ మండల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సకాలంలో యూరియా అందజేయాలి

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)**– జిల్లా వ్యాప్తంగా రైతులకు కొరత లేకుండా యూరియా అందజేయాలనిసేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు శివ నాయక్ శుక్రవారం టేకులపల్లిలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టేకులపల్లి మండల సేవాలాల్ సేన అధ్యక్షులు. భూక్య దేవ్ సింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన సదస్సులో మాట్లాడుతూ. రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయాలని, యూరియా కోసం లైన్లు కట్టకుండా ,మండలానికి రెండు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులకు ఇబ్బంది పడకుండా చూడాలని, అధికారులకు ,రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు, నేడు పుట్టెడు కష్టాలతో ఆర్థికంగా భారంతో ఉన్నారన్నారు. యూరియా మందు కట్టలు బ్లాక్ లో నిలువ చేసుకొని 400 లకు అమ్ముతావున్నారన్నారు. అధికార యంత్రాంగం స్పందించి రైతులకు న్యాయం చేయాలని , లేని



ఎడల మండల వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య దేవ్ సింగ్ నాయక్, రాజా నాయక్, సునీల్ నాయక్, రూపుల నాయక్, మానిసింగ్ నాయక్, లచ్చు నాయక్, నరేష్ నాయక్, కుమార్ నాయక్ , రైతులు పాల్గొన్నారు.

## కాశీ హుస్సేన్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలి...



అధ్యక్షులు ఆదినారాయణ

**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)** – ఇటీవల విజయవాడలో జరిగిన నేషనల్ స్టార్ ఎక్స్ లెన్సీఅవార్డును (మార్షల్ ఆర్ట్స్) లో కొత్తగూడెంకు చెందిన సీనియర్ కుంగ్ ఫూ- కరాటే మాస్టర్ పెదపాటి కాశీహుస్సేన్ అందుకున్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుంగ్ ఫూ మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యు లు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి కాశీ హుస్సేన్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కుంగ్ ఫూ మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఐ.ఆదినారాయణ మాట్లాడుతూ కాశీ హుస్సేన్ గత 35 సంవత్సరాల నుండి రాష్ట్రం పలు జిల్లాలలో మార్షల్ ఆర్ట్స్ లో ఎన్నో వేల మందికి శిక్షణ ఇస్తూ ఎంతోమంది రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలలో ప్రతిభ కనబరిచి పతకాలు గెలుపొంది జీవితంలో స్థిరపడే విధంగా కృషి చేసినందుకు గాను మార్షల్ ఆర్ట్స్ లో కాశీ హుస్సేన్ సేవలను గుర్తించిన జాతీయ అవార్డు కమిటీ కాశీ హుస్సేన్ కు సినిమా హీరో భానుచందర్ చేతుల మీదుగా అవార్డును అందుకోవడం హర్షించదగ్గ విషయం కాశీ హు స్సేన్ ఇలాగే మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ కొనసాగిస్తూ మరిన్ని పేరు ప్రఖ్యాతు లు ,అవార్డు సాధించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సలహాదారు దస్తగిరి, గౌరవ అధ్యక్షులు కే .శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం, మల్లికార్జున్, రాజా , ట్రెజరర్ కే.రాజు కోచ్ లు పలువురు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# హార్టికల్చర్ నర్సరీ ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలించిన... జిల్లా కలెక్టర్





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండలం లోని ప్రశాంతినగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల గరిమెళ్ళపాడు ఆవాసంలోని ఐటీడీఏ అనుబంధంగాల హెచ్ఎంటీసీ (హార్టికల్చర్ నర్సరీ ట్రైనింగ్ సెంటర్) ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం పరిశీలించారు. హెచ్ఎంటీసీ కి సంబంధించిన భవనము, ఉపాధి హామీలో చేపట్టిన నర్సరీలు, ఐటిడిఏ తోటలు చూసి అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం హెచ్ఎంటీసీ ఐటీడీఏ ఆధ్వర్యంలో ట్రైబల్స్ సొసైటీ ఫార్మ్ చేసి ట్రైబల్ సంక్షేమం మరియు ఐటిడిఏ కి రెవెన్యూ వచ్చే విధంగా హెచ్ఎంటీసీ గరిమెలపాడుని అభివృద్ధి చేయాలని అధికారులకు తగు సూచనలను సూచించారు. అనంతరం ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ని సందర్శించి అక్కడ జరిగే పేరెంట్స్ మీటింగ్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కొరకు యాజమాన్యం ఎలాంటి పనులు చేయాలి, పిల్లలలో నైపుణ్యం పెంచడానికి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలో వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ సుభాషిణి , తహసిల్దార్ పీ .కృష్ణ , స్కూల్ ప్రిన్సిపల్, ఐటిడిఏ ఎడి హార్టికల్చర్ ఉదయకుమార్, పంచాయతీ కార్యదర్శి రఘు, ఉపాధి హామీ టి.ఏ లు యశ్వంత్, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



**చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)-** అశ్వరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను శుక్రవారం మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారు తిప్పనపల్లి గ్రామంలో ఉన్న పలు సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామపంచాయతీ బిల్డింగ్, తుంగారం రోడ్డులోని మెడికల్ షాప్ దగ్గర నుండి పాతూరు అబ్దుల్ కలాం నగర్ వరకు రెండు పక్కల డ్రైనేజీ అలాగే సెకండ్ ఫేస్ ఇందిరమ్మ గృహాల గురించి గ్రామంలో ఎక్స్టెన్షన్ కరెంటు లైన్ కొరకు గ్రామంలో కావలసిన చోట స్లాబ్ కల్వర్టు లు కొరకు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ పనులకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్టు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తిపనపల్లి మాజీ ఉప సర్పంచ్ రామారావు, కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి మచ్చ కుమార్,ఆకుల రాంబాబు,మచ్చ నవీన్,మూడేపల్లి రమేష్,మజీద్ నయాబ్ ,సదర్ యాకుబ్ ఉన్నారు.

# సింగరేణి కోల్ ఇండియా నైవేలి బొగ్గు సంస్థలను రక్షించాలి

### దశల వారీగా ఉద్యమ కార్యక్రమాలు

### ఏబికేఎంఎస్ జాతీయ కార్యదర్శి పి మాధవ నాయక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం బీఎంఎస్ భవన్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బొగ్గు పరిశ్రమల రక్షణ కోసం చేపట్టిన ఉద్యమానికి సంబంధించి ఆందోళన కార్యక్రమ పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (ఏబికేఎంఎస్ ) జాతీయ కార్యదర్శి పి మాధవ నాయక్ పాల్గొని మాట్లాడుతూ గతంలో 1.3 లక్షల ఉద్యోగులతో 30 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగితే, ప్రస్తుతం మాత్రం 39,000 ఉద్యోగులతో 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరుగుతోందన్నారు. కోల్ ఇండియాలో ఒకప్పుడు 6.5 లక్షల ఉద్యోగులు ఉండగా, ప్రస్తుతం 2 లక్షల మందితో 800 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేస్తున్నారు. ఉత్పత్తిలో పెరుగుదల స్పష్టంగా కనిపిస్తున్నా, ఉద్యోగాల్లో గణనీయమైన క్షీణత కనిపిస్తుందని పేర్కొన్నారు. శాశ్వత ఉద్యోగాల సంఖ్య తగ్గుతూ, తక్కువ వేతనం, భద్రత లేని పరిస్థితుల్లో కాంట్రాక్ట్ కార్మికులను వినియోగిస్తున్నారు. వారికి కనీస వేతనాలు (హెచ్ ప్ సి ), సురక్షిత పని వాతావరణం, వైద్య సదుపాయాలు, నివాస క్వార్టర్లు లేవని,తెలంగాణ రాష్ట్రంలో గత 12 సంవత్సరాలుగా కనీస వేతన సవరణ కూడా జరగలేదన్నారు. సింగరేణిలో కోల్ ఇండియా మాదిరిగా హెచ్‌పిసి వేతనాలు ఇప్పటికీ అమలుకావడం లేదన్నారు. సింగరేణిలో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిందని, సంస్థ ఆర్థిక వ్యవస్థ గాడి తప్పుతోందన్నారు. ట్రాన్స్కో జెన్కో సంస్థల నుండి బకాయిలు విపరీతంగా పెరిగాయని గత ప్రభుత్వ హయాంలో రూ. 26,000 కోట్లు బకాయిలు ఉండగా, ప్రస్తుత ప్రభుత్వం హయాంలో ఆ మొత్తం రూ. 39,661.57 కోట్లుకి పెరిగిందని తెలిపారు. ఇంతగా బకాయిలు పెరిగినా, ప్రస్తుత ప్రభుత్వం కనీసంగా బొగ్గు బకాయిలు కూడా చెల్లించకపోవడం వల్ల సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిపోయిందన్నారు. ఈ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనడానికి, అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ వర్కింగ్ కమిటీ విస్తృతంగా చర్చించి,ఉద్యోగ భద్రత, బొగ్గు పరిశ్రమల భవిష్యత్తు, సాంకేతిక సామర్థ్యం పరిరక్షణ కోసం కార్మికులు, ప్రజలతో కలసి ఒక ఉద్యమ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. దశల వారీగా ఉద్యమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. ఈనెల 24 నుండి 31 వరకు పిట్,గేట్ మీటింగ్‌లు, ఆగస్టు 5 నుండి 14 వరకు కోల్బెల్ ప్రాంత గ్రామ ప్రజలలో అవగాహన కోసం పబ్లిక్ మీటింగ్‌లు, ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 5 వరకు సింగరేణి కార్మిక వాడలలో బహిరంగ సమావేశాలు, ప్రెస్ కాన్ఫరెన్స్‌లు,సెప్టెంబర్ 15 నుండి అన్ని ప్రాంతీయ కార్యాలయాల వద్ద ఒక్కరోజు ధర్నా, హెడ్ ఆఫీస్ ముందు మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్మికులు అందరూ, యూనియన్ కార్యకర్తలు, ఈ కార్యక్రమాల్లో సక్రియంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో తమ ప్రధాన డిమాండ్లు అయిన రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య పెంచాలని, కనీసం 50% ఉత్పత్తి రెగ్యులర్ ఉద్యోగులచేత జరగాలని, కాంట్రాక్ట్ కార్మికులకు హెచ్‌పిసి వేతనాలు, సిఎంపిఎఫ్ ఖాతాలు, వైద్యం, క్వార్టర్లు కల్పించాలని, బొగ్గు సంస్థల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలని కోరతామన్నారు. అదేవిధంగా సీఎం పి ఎఫ్ వ్యవస్థను పూర్తిగా ఆన్‌లైన్ చేసి పెన్షన్ సమస్యలు పరిష్కరించాలని, తెలంగాణ ప్రభుత్వం రూ 39,661.57 కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలని,చట్టబద్ధ బొగ్గు గనుల సేఫ్టీ/భద్రతా చర్యలు అమలు చేయాలని, సింగరేణి, కోల్ ఇండియాలలో యూనియన్ వెరిఫికేషన్ ఒకే విధానంలో జరగాలని,సింగరేణి కార్మికుల ఇళ్ల పథకం, పెర్క్‌పై ఐటి రీయింబర్స్‌మెంట్ అమలుచేయాలని కోరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిఎస్. పవన్ కుమార్, జీవి కృష్ణా రెడ్డి, మొగిలిపాక రవి, ఊట్ల గణేష్,ఎం శ్రీనివాస్, కాసర్ల మోహన్, టీవీ. సూరి, సంఘం చందర్, డి.శామలాల్, బి.సుందర్ రావు, ఏ ఠాకూర్, ఎం. రాజమౌళి, రంజిత్, పి. భవాని, రాజేష్, ధారావత్ నాగేశ్వర రావు,గంధం సతీష్, ఏ.మోహన్, ఇసాక్, ఇనపనూరి నాగేశ్వరరావు, డి.నిర్మల, రాకేష్, సత్యనారాయణ సాయి, సంతోష్, స్వాగత్, అనూష, అశ్విని, రమ, అరుణ, జయ, రవీందర్, సతీష్, రాము, రాజశేఖర్ ల, నాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు- ఆర్డీవో మధు



**చంద్రుగొండ,దసూర్య (మేజర్ న్యూస్)-** అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయబడతాయని ఆర్డీఓ మధు తెలిపారు. చంద్రుగొండ తహసిల్దార్ కార్యాలయంను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ భూభారతి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన పెదప ప్రభుత్వ ఆదేశాల మేరకు భూ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించబడతాయన్నారు. ఇప్పటికే రెవెన్యూ సదస్సులో అందుకున్న దరఖాస్తులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కేటగిరి వారిగా వాటిని వేరు చేసి పరిష్కారం దిశగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంధ్యారాణి, డిప్యూటీ తాసిల్దార్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# మానవ సమాజ శ్రేయస్సు పర్యావరణ పరిరక్షణలోనే ఉంది

### జమాతే ఇస్లామి హింద్ జాతీయ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** అభివృద్ధి సమాజ హితం కోసం కావాలని, అభివృద్ధి పేరుతో పర్యావరణానికి హాని కలిగించొద్దని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భం గా మధ్యాహ్నం కొత్త గూడెం కార్పొరేషన్ 12 వ వార్డు లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని “మస్జిద్ ఎ అలి “ ఆయన ప్రసంగిస్తూ, సమాజానికి హాని కలిగించకుండా జీవించడమే నిజమైన దైవ భక్తి అని అన్నారు. జీవకోటి మనుగడకు ఆధారమైన నీటిని కలుషితం చేయకుండా, పర్యావరణ పరిరక్షణకు మూలం అయిన చెట్లను పెంచాలని కోరారు. 1500 సంవత్సరాల క్రితం అవతరించిన ఖురాన్ లో సృష్టి కర్త సృష్టిని సమతుల్యం గా సృష్టించినాడని ఆ సమతుల్యత ను భంగం కలిగించ రాదని హెచ్చరించడం జరిగింది. భూమి మీద ఒక మొక్క నాటితే స్వర్గం లో దైవం మీకోసం ఒక మొక్క నాటుతాడని, నాటిన చెట్టు వల్ల పశుపక్ష్యాదులు, మనుషులు లబ్ది పొందినంత కాలం మీ ఖాతా లో పుణ్యాలు వ్రాయబడుతాయని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపి పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేశారన్నారు. ముఖ్యంగా విద్యార్థులు యువత ఆరోగ్య కరమైన జీవితం కోసం మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మౌలానా, మస్జిద్ అధ్యక్షుడు జైనులాబుద్దీన్( బాబా), జావిద్, మస్తాన్, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

# మునగచెట్టుతో ఆరోగ్యానికి మేలు

### ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మునగ చెట్టు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుందని ప్రభుత్వ వైద్యురాలు సంఘమిత్ర అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆసుపత్రి ప్రాంగణంలో 100 మునగ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి, హెల్త్ అసిస్టెంట్ నరేష్, ఆశ వర్కర్లు సులోచన, లక్ష్మీకాంత, సీత,సునీత తదితరులు పాల్గొన్నారు.